నేటి దినపత్రిక
# సూర్య
18 వ వసంతంలోకి
శ్రీ పొట్టి శ్రీరాములు నెల్లూరు
బుధవారం | 26 మార్చి 2025 | పేజీలు 8

### జాతీయ ఆహార భద్రతా మిషన్
# పేరు మార్చారా ?



**నెల్లూరు, మేజర్‌న్యూస్ :**

కేంద్ర ప్రభుత్వం జాతీయ ఆహార భద్రతా మిషన్ పేరు మార్చిందా.. అని నెల్లూరు ఎంపీ వేమిరెడ్డి ప్రభాకర్‌రెడ్డి ప్రశ్నించారు. ఈ మేరకు లోక్‌సభలో ఆయన పలు అంశాలపై చర్చించారు. పోషకాహార లక్ష్యాల సాధనలో జాతీయ ఆహార భద్రతా మిషన్ పేరు మార్పు ఎంతవరకు సహాయ పడుతుందని ప్రశ్నించారు. సాంప్రదాయ రకాల పంటలు, తృణధాన్యాలు, మినుములలో విత్తన లభ్యతను పెంపొందించడంలో ఈ పథకం ఎంతవరకు సహాయపడుతున్నాయో తెలియజేయాలన్నారు. ఎంపీ వేమిరెడ్డి ప్రశ్నలకు కేంద్ర వ్యవసాయ, రైతుల సంక్షేమ శాఖ సహాయ మంత్రి రామ్‌నాథ్ ఠాకూర్ లిఖితపూర్వకంగా సమాధానం ఇచ్చారు. 2024-25లో జాతీయ ఆహార భద్రతా మిషన్ (ఎన్‌ఎఫ్ ఎస్‌ఎం) పేరును జాతీయ ఆహార భద్రత మరియు పోషకాహార మిషన్ (ఎన్‌ఎఫ్‌ఎస్‌ఎన్‌ఎం)గా మార్చారన్నారు. వ్యవసాయం, రైతుల సంక్షేమ శాఖ (డీఏ అండ్ ఎఫ్‌డబ్ల్యూ) దేశంలో పప్పు ధాన్యాలు, పోషకాహార ధాన్యాలు, వరి ధాన్యాల ఉత్పత్తిని పెంచడానికి ఎన్‌ఎఫ్‌ఎస్‌ఎన్‌ఎంని అమలు చేస్తోందన్నారు. జాతీయ ఆహార భద్రత, పోషకాహార మిషన్ కింద, పంటల ఉత్పత్తి, రక్షణ, సాంకేతికతలు, పంటల విధానం ఆధారిత ప్రదర్శనలు, కొత్తగా విడుదల చేసిన రకాలు, హైబ్రిడ్‌ల ధృవీకృత విత్తనాల ఉత్పత్తి అండ్ పంపిణీ, సమీకృత పోషకాలు, తెగుళ్ల నిర్వహణ పద్ధతులు, పంటల సీజన్‌లో శిక్షణల ద్వారా రైతుల సామర్థ్యాన్ని పెంపొందించడం మొదలైన వాటిపై రాష్ట్రాలు, కేంద్రపాలిత ప్రాంతాల్లో రైతులకు ప్రోత్సాహకాలు అందించబడతాయని వివరించారు.

అలాగే ప్రధానమంత్రి-రాష్ట్రీయ కృషి వికాస్ యోజన (పీఎం-ఆర్‌కేవీవై) కింద రాష్ట్రాల నిర్దిష్ట అవసరాలు, ప్రాధాన్యాల కోసం భారత ప్రభుత్వం సౌలభ్యాన్ని అందిస్తోందన్నారు. రాష్ట్ర ప్రధాన కార్యదర్శి నేతృత్వంలోని రాష్ట్ర స్థాయి మంజూరు కమిటీ (ఎస్‌ఎల్‌ఎస్‌సీ) ఆమోదంతో రాష్ట్రాలు పీఎం-ఆర్‌కేవీవై కింద తృణధాన్యాలు, మినుము (శ్రీ అన్న స్కీం) సాగును ప్రోత్సహించవచ్చని చెప్పారు.

# కేసులకు బెదిరే ప్రసక్తే లేదు

### కాకాణి గోవర్ధన రెడ్డి స్పష్టం



**నెల్లూరు, మేజర్‌న్యూస్ :**

కూటమి ప్రభుత్వం అక్రమంగా కేసులు బనాయించినా, ధైర్యంగా ఎదుర్కొంటాం తప్ప.. భయపడే ప్రసక్తే లేదని నెల్లూరు జిల్లా వైఎస్ఆర్ కాంగ్రెస్ పార్టీ అధ్యక్షుడు, మాజీ మంత్రి కాకాణి గోవర్ధన్ రెడ్డి తెలిపారు. మంగళవారం వైఎస్ఆర్ కాంగ్రెస్ పార్టీ ముఖ్య నాయకులతో ఆయన సమావేశం నిర్వహించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ.. రాజకీయంగా పోరాడలేక మాపై అక్రమ కేసులకు పాల్పడుతున్నారని ఆరోపించారు. వైయస్సార్ కాంగ్రెస్ పార్టీ నాయకులు, కార్యకర్తలు అందరం భయపడకుండా ఎదుర్కొంటామన్నారు. రాష్ట్రంలో అరాచక పాలన కొనసాగుతుందని పేర్కొన్నారు. కేసులు, అరెస్టులు, దాడులు, విధ్వంసపాలనతో రాష్ట్రం అట్టుడుకుతుందని వివరించారు. ఆంధ్రరాష్ట్రంలో కూటమి ప్రభుత్వానికి బలమైన ఎదురుగాలులు వీస్తున్నాయని చెప్పారు. జగన్మోహన్ రెడ్డి పాలన తిరిగి రావాలని ప్రజలు కోరుకుంటున్నారు. ఆంధ్ర రాష్ట్రంలో జగనన్న 2.0 పాలనలో కష్టపడిన నాయకులు, కార్యకర్తలను గుర్తిస్తామన్నారు. జగనన్న 2.0 పాలనలో వైయస్సార్ కాంగ్రెస్ పార్టీ నాయకులను, కార్యకర్తలను హింసించిన వారిని ఎవ్వరిని విడిచిపెట్టమన్నారు. అధికారం ఉందని వైయస్సార్ కాంగ్రెస్ పార్టీ శ్రేణులను ఇబ్బంది పెడితే, ఇబ్బంది పెట్టిన వారిని వంద రెట్లు అధికంగా ఇబ్బందుల పాలు చేయడం ఖాయమన్నారు. జిల్లాలో పండించిన ధాన్యాన్నికి గిట్టుబాటు ధర లేక రైతులు అల్లాడుతున్నారు. సోమిరెడ్డి దళారులతో అంటకాగుతూ, రైతులకు గిట్టుబాటు

-మిగతా 2లో

## పెనుగొండ క్షేత్ర పీఠాధిపతి శ్రీ ప్రజ్ఞానంద సరస్వతిని దర్శించుకున్న కావలి ఎమ్మెల్యే కావ్య



**కావలి, మేజర్‌న్యూస్ :** కావలి పట్టణంలో ఆర్యవైశ్య సంఘం అధ్యక్షులు గట్టవర్తి రమేష్ ఆధ్వర్యంలో సోమవారం రాత్రి కళ్యాణ మండపంలో జరిగిన పెనుగొండ క్షేత్ర పీఠాధిపతి శ్రీ ప్రజ్ఞానంద సరస్వతి ద్వారా శ్రీనివాస కళ్యాణం మహోత్సవం ఘనంగా నిర్వహించారు. ఈ కార్యక్రమానికి కావలి ఎమ్మెల్యే కావ్య కృష్ణారెడ్డి పాల్గొని వెంకటేశ్వర స్వామి కళ్యాణాన్ని దర్శించారు. అనంతరం ప్రజలు ఆయురారోగ్యాల అష్ట ఐశ్వర్యాలతో సమస్యల నుంచి విడుదల చేయాలని కోరుకున్నారు. అనంతరం పీఠాధిపతి ఆశీస్సులు తీసుకున్నారు. కార్యక్రమంలో తెలుగుదేశం నాయకులు ఆర్యవైశ్య నాయకులు పాల్గొన్నారు.

# ఊసరవెల్లిలా రంగులు మార్చలేదు

- ఆట బొమ్మను కాదు.. ఆడించే వ్యక్తిని
- పదవుల కోసం వెంపర్లాడలేదు
- వైసీపీ జిల్లా అధికార ప్రతినిధి వీరి చలపతిరావు

2లో..



## చిరమణలో వరల్డ్ ఓరల్ హెల్త్ డే

2లో




### కలెక్టర్ల కాన్ఫరెన్స్‌లో పాల్గొన్న
## జిల్లా కలెక్టర్ ఆనంద్



**నెల్లూరు కలెక్టరేట్, మేజర్‌న్యూస్ :** అమరావతి సచివాలయంలో ముఖ్యమంత్రి చంద్రబాబు నాయుడు అధ్యక్షతన జిల్లా కలెక్టర్ల కాన్ఫరెన్స్‌లో కలెక్టర్ ఆనంద్ పాల్గొన్నారు. ఈ సందర్భంగా కలెక్టర్లకు ముఖ్య మంత్రి పలు సూచనలు జారీ చేశారు. నెల్లూరు కలెక్టరేట్ నుంచి కాన్ఫరెన్స్‌ను జాయింట్ కలెక్టర్ కె కార్తీక్ వీక్షించారు.

### బహిరంగంగా వ్యర్థాలు వేసే వారికి
# జరిమానాలు విధించండి

### నగర పాలక కమిషనర్ సూర్యతేజ

2లో



# మహిళల రక్షణ కవచం శక్తి యాప్

## మీ ఫోన్లలో యాప్‌ను డౌన్‌లోడ్ చేసుకోవాలి - నెల్లూరు రూరల్ డీఎస్పీ ఘట్టమనేని శ్రీనివాసరావు



**నెల్లూరు క్రైం, మేజర్‌న్యూస్ :** రాష్ట్ర ప్రభుత్వం ప్రతిష్ఠాత్మకంగా మహిళల రక్షణ కోసం ఏర్పాటు చేసిన శక్తి యాప్‌ను రక్షణ కవచంగా ఉపయోగించుకోవాలని నెల్లూరు రూరల్ డీఎస్పీ ఘట్టమనేని శ్రీనివాసరావు సూచించారు. ప్రతి మహిళ ఫోన్లో శక్తి యాప్‌ను డౌన్లోడ్ చేసుకోవాలన్నారు. మంగళవారం ఉదయం జిల్లా ఎస్పీ కృష్ణకాంత్ ఆదేశాల మేరకు నెల్లూరు రూరల్ పోలీస్ సబ్ డివిజన్ పరిధిలోని టీపీ గూడూరు మండలం వరిగొండ గ్రామంలో శాస్త్ర ఇంజనీరింగ్ కాలేజ్, కాకుపల్లి గ్రామంలోని సన్ ఇన్‌స్టిట్యూట్ ఆఫ్ ఫార్మా సెటికల్ ఎడ్యుకేషన్ అండ్ రీసెర్చ్‌లో విద్యార్థినిలకు శక్తి యాప్‌పై అవగాహన కల్పించారు. ప్రతి ఒక్క మహిళ, గృహిణులు, విద్యార్థినిలు, బాలికలు మొబైల్‌లో శక్తి యాప్‌ను డౌన్లోడ్ చేసుకుని ఆపద సమయంలో పోలీస్ వారి తక్షణపు సహాయం పొందాలని తెలిపారు. జిల్లా ఎస్పీ ఆదేశాల మేరకు సబ్ డివిజన్ పరిధిలోని అన్ని కళాశాలలో విద్యార్థులకు ఈ యాప్‌పై క్షుణ్ణంగా అవగాహన కల్పిస్తున్నామన్నారు. మొబైల్లో శక్తి యాప్‌ను డౌన్లోడ్ చేసుకునే విధానం, దాని ఉపయోగాలు, బాల్య వివాహాలు, బాల కార్మిక, వెట్టిచాకిరీ వ్యవస్థలు, మానవ అక్రమ రవాణా, ఫోక్సో యాక్ట్, మాదక ద్రవ్యాల నిషేధం, డయల్ 100, 112, 1098, 1930 వంటి అంశాలపై వివరించారు. ఆపద సమయంలో ఈ యాప్‌ను ఉపయోగిస్తే తక్షణం ఆ ప్రాంతానికి తమ పోలీసులు చేరుకుంటారన్నారు. కార్యక్రమంలో కళాశాలల ప్రిన్సిపాల్‌లు స్వాతి, డాక్టర్ దినకర్ రెడ్డి, ఏఎస్ఐ సుబ్బరాజు, హెడ్ కానిస్టేబుల్ శామ్యూల్, కానిస్టేబుళ్లు యద్దల శ్రీనివాసులు, రంగయ్య, మహిళ కానిస్టేబుల్ సుప్రియ తదితరులు పాల్గొన్నారు.

## కేసులకు బెదిరే ప్రసక్తే లేదు : కాకాణి స్పష్టం



(మొదటి పేజీ తరువాయి)

ధర కల్పించకుండా, ద్రోహం చేస్తున్నాడని పేర్కొన్నారు. సోమిరెడ్డి పాపాలన్ని నమోదు చేస్తున్నాం, వడ్డీతో సహా సోమిరెడ్డికి తిరిగి చెల్లించడం ఖాయమన్నారు.సోమిరెడ్డితో సహా, రైతుల శ్రమను దోచుకుంటున్న దళారులను ఎవ్వరినీ విడిచిపెట్టమన్నారు. గ్రామాల వారీగా బాధ్యతలు నిర్వర్తించగలమన్న వారికి పార్టీ పదవులు అప్పగిస్తామన్నారు. గ్రామాలలో ఎలాంటి సమస్య వచ్చినా, సత్వరమే స్పందించి అండగా నిలుస్తామన్నారు. గ్రామాలలో వైయస్సార్ కాంగ్రెస్ పార్టీ శ్రేణులు ప్రజలతో మమేకమై, అధికారం లేకపోయినా, ప్రజల అవసరాలను గుర్తించి, ఆదుకునేందుకు ప్రయత్నించాలని సూచించారు. అధికారంలో ఉన్నా, ప్రతిపక్షంలో ఉన్నా ప్రజలకు మేలు చేయడమే లక్ష్యంగా పని చేస్తామన్నారు. కూటమి ప్రభుత్వ పాలనలో అవినీతి, అక్రమాలు తప్ప, అభివృద్ధి జాడ కనిపించడం లేదని తెలిపారు. ప్రజలకు ఎల్లవేళలా అందుబాటులో ఉంటూ, ఎప్పుడు ఏ అవసరం వచ్చినా, తక్షణమే స్పందించేందుకు సిద్ధంగా ఉన్నామన్నారు.

## చిరమణలో వరల్డ్ ఓరల్ హెల్త్ డే




**అనుమసముద్రంపేట, మేజర్‌న్యూస్ :** ఏఎస్ పేట మండలం చిరమణ గ్రామంలో వరల్డ్ ఓరల్ హెల్త్ డే కార్యక్రమాన్ని నిర్వహించారు. దంత వైద్యులు డాక్టర్ సుమిత్ర వర్ధిని ఆధ్వర్యంలో గ్రామంలోని అంగన్వాడీ కేంద్రం, ప్రాథమిక పాఠశాలలో ఈ కార్యక్రమం జరిగింది. ఈ సందర్భంగా పిల్లలు, విద్యార్థులకు దంత పరీక్షలు చేపట్టారు. అందరూ ప్రతి రోజు ఉదయం, రాత్రి భోజనం తరువాత రెండుసార్లు దంతాలు శుభ్రపరుచుకోవాలని, ఏమైనా తిన్న తరువాత నీళ్లతో పొక్కిలించి శుభ్రం చేసుకోవాలని సూచించారు. కార్యక్రమంలో పీహెచ్చెసీ వైద్యాధికారిణి జ్యోతిరాణి, వైద్య సిబ్బంది పాల్గొన్నారు.

## 'ఇఫ్తార్ విందు'కు హాజరైన ఎమ్మెల్సీ పర్వతరెడ్డి చంద్రశేఖరరెడ్డి



**నెల్లూరు, మేజర్‌న్యూస్ :** నెల్లూరు నగరంలోని ఆచారి వీధిలోని వైఎస్ఆర్ కాంగ్రెస్ పార్టీ నాయకులు మున్వర్ ఏర్పాటు చేసిన ఇఫ్తార్ విందు కార్యక్రమానికి మంగళవారం వైఎస్ఆర్ కాంగ్రెస్ పార్టీ నెల్లూరు సిటీ ఇంచార్జ్ ఎమ్మెల్సీ పర్వతరెడ్డి చంద్రశేఖర్ రెడ్డి హాజరయ్యారు. ఈ సందర్భంగా వైసిపి జిల్లా ఆర్గనైజింగ్ కార్యదర్శి మున్వర్ ఏర్పాటు చేసిన ఇఫ్తార్ విందును పర్వత రెడ్డి చంద్రశేఖర్ రెడ్డి స్వీకరించారు. అనంతరం పలువురు ముస్లిం నేతలను చంద్రశేఖర్ రెడ్డి ఆప్యాయంగా పలకరించి రంజాన్ మాసం శుభాకాంక్షలు తెలియజేశారు. కార్యక్రమంలో కార్పొరేటర్లు కరిముల్లా, వేలూరు ఉమా మహేష్, రాష్ట్ర మైనార్టీ ఉపాధ్యక్షులు హంజా హుస్సేని, వైసీపీ జిల్లా ఉపాధ్యక్షులు మజ్జిగ జయకృష్ణారెడ్డి, జిల్లా మైనార్టీ అధ్యక్షులు షేక్ సిద్దిక్, మాజీ ఏఎంసీ చైర్మన్ పెర్నెటి కోటేశ్వర రెడ్డి, జిల్లా యాక్టివిటీ కార్యదర్శి జహీద్, నేతలు యస్థాని, మహబూబ్ బాషా అలీమ్, కందుకూరు రమేష్, కిషన్, పెంచలయ్య, వైసిపి కార్యకర్తలు పాల్గొన్నారు.

# ఊసరవెల్లిలా రంగులు మార్చలేదు

- ఆట బొమ్మను కాదు.. ఆడించే వ్యక్తిని
- పదవుల కోసం వెంపర్లాడలేదు
- వైసీపీ జిల్లా అధికార ప్రతినిధి వీరి చలపతిరావు



**కొడవలూరు, మేజర్‌న్యూస్ :** తానెప్పుడూ పదవుల కోసం వెంపర్లాడలేదని, అధికారం కోసం ఊసరవెల్లిలా రంగులు మార్చలేదని వైఎస్ఆర్‌సీపీ జిల్లా అధికార ప్రతినిధి వీరి చలపతిరావు తెలిపారు. మండలంలోని నార్త్ రాజుపాలెంలో ఆయన అతిథి గృహంలో మంగళవారం విలేకరుల సమావేశం నిర్వహించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ.. ఇటీవల టీడీపీ నాయకుడు మాజీ ఎమ్మెల్యే నల్లపరెడ్డి ప్రసన్నకుమార్‌ను విమర్శిస్తూ ముసుగు తీసి రావాలని కోరడం హాస్యాస్పదంగా ఉందన్నారు. తాను ప్రెస్‌మీట్ ద్వారా విమర్శిస్తే టీడీపీ నాయకులు తనను ఎదుర్కోలేక ప్రసన్నకుమార్ రెడ్డిని ముసుగు తీసుకురావాలని చెప్పడం దారుణమైన విషయమన్నారు. ప్రసన్న కుమార్ రెడ్డి ఆరుసార్లు ఎమ్మెల్యేగా గెలిచారని, ఒకసారి మంత్రిగా కూడా చేశారని గుర్తు చేశారు. తాము కోవూరు నియోజకవర్గ మార్కెటింగ్ చైర్మన్ దళితులకు ఇస్తే.. టీడీపీ నాయకులు దానిని సవరించి అగ్రకులాలకు కట్టబెట్టుతున్నారని ప్రెస్ మీట్ ద్వారా తెలిపామన్నారు. దీనికి వివరణ ఇచ్చుకోలేని టీడీపీ నాయకులు అర్థంలేని విమ ర్శలు చేయడం దారుణమన్నారు. ప్రస్తుతం కోవూరు మార్కెటింగ్ చైర్మన్ రేసులో ఉన్న ఆ వ్యక్తి గతంలో అధికారం కోసం పార్టీలు మారా రని గుర్తు చేశారు. అంతేకాకుండా దళితులకు కేటాయించిన భూములను ఆక్రమించుకోవడం, దళితుల పేర్ల మీద కార్పొరేషన్ రుణం ద్వారా కారును తీసుకోవడం జరిగిందని తెలిపారు. ఇవన్నీ ఆయన టీడీపీలో ఉండంగానే చేశారని గుర్తు చేశారు. అలాంటి వ్యక్తి ఎప్పుడు కూడా మాజీ ఎమ్మెల్యే నల్లపరెడ్డి ప్రసన్నకుమార్ రెడ్డికి ఎన్నికల సమయంలో మద్దతు తెలపలే దన్నారు. అలాంటి వ్యక్తికి ఎమ్మెల్యే వేమిరెడ్డి ప్రశాంతి రెడ్డి కోవూరు మార్కెటింగ్ చైర్మన్ పదవి ఇవ్వడం ఎంతవరకు సబబు అని ప్రశ్నించారు. నల్లపరెడ్డి ప్రసన్నకుమార్‌రెడ్డి తనను అడ్డుపెట్టుకొని ఆడిస్తున్నారని టీడీపీ వారు విమర్శించడం దారుణమన్నారు. తాను ఆట బొమ్మను కాదని, ఆడించే వ్యక్తిని.. ఇది టీడీపీ వారు గుర్తించు కోవాలని హెచ్చరించారు. ఇకనైనా టీడీపీ వారు ప్రసన్న కుమార్ రెడ్డి గురించి మాట్లాడేటప్పుడు జాగ్రత్తగా ఉండాలని కోరారు. కార్యక్రమంలో బుచ్చిరెడ్డిపాలెం మండల వైసీపీ కన్వీనర్ చెర్లో సతీష్ రెడ్డి, ప్రజాప్రతినిధులు జ్యోతి, సుప్రజ పాల్గొన్నారు.

## బహిరంగంగా వ్యర్థాలు వేసే వారికి జరిమానాలు విధించండి



**నెల్లూరు కార్పొరేషన్, మేజర్‌న్యూస్ :** నెల్లూరు నగరపాలక సంస్థ పరిధిలో ఇంటింటి చెత్త సేకరణ వాహనాలకు మాత్రమే వ్యర్థాలను అందించాలని, బహిరంగ ప్రదేశాల్లో వ్యర్థాలు వేసే వారిని గుర్తించి జరిమానాలు విధిస్తామని కమిషనర్ సూర్యతేజ హెచ్చరించారు. పారిశుద్ధ్య పనుల పర్యవేక్షణలో భాగంగా నగరంలోని జీఎన్టీ రోడ్డు, ఆర్టీసీ బస్టాండు, సర్వో దయ కళాశాల మైదానం తదితర ప్రాంతాల్లో కమిషనర్ మంగళవారం పర్యటించారు. చెత్త సేకరణ వాహనాల ద్వారా మాత్రమే ప్రతి ఇంటి నుంచి వ్యర్థాలను సేకరించాలని, రోడ్లపై చెత్త వేస్తున్న వారిని గుర్తించి, అపరాధ రుసుం విధించవలసినదిగా ఆదేశించారు.ప్రధాన రోడ్లకు మూల ల్లో, డివైడర్ల చివరన వ్యర్థాలు, మట్టి, మురుగు నిల్వ ఉండకుండా ఎప్పటి కప్పుడు శుభ్రం చేయాలని సిబ్బందిని కమిషనర్ ఆదేశించారు. అదేవి ధంగా సర్వోదయ కళాశాల మైదానంలో నడక వ్యాయామం చేస్తున్న వారికి అవసరమైన వసతులు కల్పించాలని కమిషనర్ సిబ్బందిని సూచిం చారు. స్వచ్ఛ సర్వేక్షణ్ సర్వేలో ప్రజలు అందరూ పాల్గొనేలా అవగాహన కల్పించాలని, దోమల వ్యాప్తి నివారణకు ప్రతి ఒక్కరూ అండర్ గ్రౌండ్ డ్రైనేజీ కనెక్షన్లు తీసుకునేలా ప్రజలకు అవగాహన కల్పించాలని కమిషనర్ వార్డు సచివాలయ కార్యదర్శులకు సూచించారు. కార్యక్రమంలో నగరపాలక సంస్థ శానిటేషన్ అధికారులు, సిబ్బంది పాల్గొన్నారు.

# ప్రజా సమస్యల పరిష్కారానికి కృషి చేస్తాం

● మేయర్ స్రవంతి జయవర్ధన్



**నెల్లూరు కార్పొరేషన్, మేజర్‌న్యూస్ :** నెల్లూరు నగర నియోజకవర్గ పరిధిలో ప్రజా సమస్యల పరిష్కారం కోసం తగుచర్యలు చేపట్టమని నెల్లూరు సిటీ నియోజకవర్గ పరిధిలో సీపీఐ(ఎం) నెల్లూరు నగర కమిటీ ఆధ్వర్యంలో తమ దృష్టికి తీసుకువచ్చిన ప్రజా సమస్యలను పరిష్కరించేందుకు కృషి చేస్తామని నెల్లూరు నగర పాలక సంస్థ మేయర్ స్రవంతి జయవర్ధన్ తెలియజేశారు. సీపీఎం పార్టీ నెల్లూరు నగర కమిటీ ఆధ్వర్యంలోని బృందం నగరపాలక సంస్థ కార్యాలయం మేయర్ చాంబర్లో మేయర్‌ను కలుసుకొని మంగళవారం వినతిపత్రాన్ని అందజేశారు. ఈ సందర్భంగా మేయర్ మాట్లాడుతూ.. తమ దృష్టికి తెచ్చిన ప్రధాన సమస్యలను పరిష్కరిస్తామని తెలియజేశారు. సీపీఎం నగర కమిటీ అందజేసిన సమస్యల వివరాలు ఇలా ఉన్నాయి. సీపీఎం నెల్లూరు నగర కమిటీ ఆధ్వర్యంలో 'ప్రజా చైతన్య యాత్రలు' పేరుతో అన్ని వార్డులలో పర్యటించి ప్రజలను కలవడం జరిగింది. ఈ సందర్భంగా అనేక సమస్యలు తమ దృష్టికి వచ్చాయని, కూటమి ప్రభుత్వం చేసిన సూపర్ సిక్స్ హామీలలో భాగంగా ఇచ్చిన అన్నీ హామీలను తక్షణమే అమలు చేయాలని వారు కోరారు. పెంచిన కరెంట్ చార్జీలను వెంటనే తగ్గించాలి. ట్రూలప్ చార్జీలు, ఇందన సర్దుబాటు చార్జీలు, సర్వీసు చార్జీలు మొదలైన అదనపు భారాలను ప్రభుత్వమే భరించాలి. స్మార్ట్ మీటర్లు బిగించే చర్యలను ఆపాలని కోరారు. అదేవిధంగా నెల్లూరు నగరంలో సామాన్య, మధ్య తరగతి ప్రాంతాలలోని ఇళ్ళకు రిజిస్ట్రేషన్ సౌకర్యం కల్పించి. అన్నీ ఇళ్ళకు, స్థలాలకు రిజిస్ట్రేషన్ సౌకర్యం కలిగిన పట్టాలు ఇవ్వాలన్నారు. అర్హులైన వారందరికీ రేషన్ కార్డులు, ఫించన్లు, ఇళ్ళస్థలాలు, హౌసింగ్ ఇళ్ళు వెంటనే మంజూరు చేయాలని కోరారు. నెల్లూరు నగరంలో క్రమబద్ధీకరణ పేరుతో ఇంటిపన్నులు భారీగా పెంచుతున్న చర్యలను ఆపాలని ఇంటిపన్నులు, కొళాయిల పన్నులు బలవంతపు వసూళ్ళను ఆపాలి. ఇంటిపన్నుపై వడ్డీని మాఫీ చేయాలన్నారు. జలజీవన్ మిషన్ క్రింద ప్రతి ఇంటికి కొళాయిల ద్వారా సురక్షిత నీటిని ఉచితంగా సరఫరా చేయాలి. నెల్లూరు నగరంలో అపరిమితంగా వేలల్లో విధిస్తున్న కొళాయి పన్నులు రద్దు చేయాలి. స్కవర్ పాయింట్ల ద్వారా క్రమం తప్పకుండా పైపు లైన్లను శుభ్రపరచాలి. వాటర్ ట్యాంకులను శుభ్రపరచాలని కోరారు. నేషనల్ హైవే నుండి నగరంలోనికి వచ్చే లింకురోడ్ సెంటర్లు (భగత్సింగ్ కాలనీ, మైపాడు రోడ్డు, రాయపుపాలెం, ఎన్టీఆర్ నగర్, శ్రీ వేణుగోపాలస్వామి కాలేజ్, చిల్డ్రన్స్ పార్క్ రోడ్డు జంక్షన్) హైవే క్రాసింగ్ చేయుటకు అండర్పాస్ బ్రిడ్జిలు ఏర్పాటు చేసి ప్రజల ప్రాణాలను కాపాడాలని తెలియజేశారు. అదేవిధంగా జనార్ధనరెడ్డి కాలనీలోని టిడ్కో అపార్ట్మెంట్లలో మౌలిక సదుపాయాలైన మంచినీటి సరఫరా, పారిశుధ్యం, డ్రైనేజి, వీధిలైట్లు సమస్యలు పరిష్కారించాలి. టిడ్కో ఇళ్ళ లబ్ధిదారులకు తక్షణమే ఇళ్ళను స్వాధీనం చేయాలని, జనార్ధన్రెడ్డి కాలనీ వద్ద ఏర్పాటుచేసిన జగనన్న లేఔట్లో నాసిరకంగా నిర్మిస్తున్న ఇళ్ల నిర్మాణంపై సమగ్ర విచారణ జరిపించి బాధ్యులపై కఠిన చర్యలు తీసుకొని, లబ్ధిదారులకు 5లక్షల రూపాయలు హౌసింగ్ రుణాన్ని మంజూరు చేయాలన్నారు. నెల్లూరు నగరంలో ప్రధాన డ్రైనేజి కాలువల పూడిక తీసి, అన్ని ప్రాంతాలలో బేటెక్స్ ఆయిల్ స్ప్రే, ఫాగింగ్, బ్లీచింగ్ చల్లాలి. దోమల నివారణా చర్యలు ప్రణాళికా బద్ధంగా చేపట్టాలన్నారు. పెరిగిన నగర జనాభా విస్తీర్ణంకు అనుగుణంగా పారిశుధ్య కార్మికుల సంఖ్యను పెంచి, కాంట్రాక్ట్ మునిసిపల్ కార్మికులందరిని పర్మినెంట్ చేయాలని కోరారు. పై తెలిపిన సమస్యలతో కూడిన వినతిపత్రాన్ని మేయర్‌కు సమర్పించారు. ఈ సందర్భంగా మేయర్ పై పేర్కొన్న సమస్యలను పరిష్కారం అయ్యే విధంగా చర్యలు తీసుకుంటామని వారికి తెలియజేశారు.

# 29వ డివిజన్ నందు ఇఫ్తార్ విందులో పాల్గొన్న ఆనం



**నెల్లూరు రూరల్, మేజర్‌న్యూస్ :** నెల్లూరు రూరల్ నియోజకవర్గం 29వ డివిజన్ గాంధీనగర్ నందు మజీద్- ఏ- అన్సారీలో మైనారిటీ నాయకులు ఏర్పాటుచేసిన ఇఫ్తార్ విందులో నెల్లూరు రూరల్ నియోజకవర్గ సమన్వయకర్త ఆనం విజయకుమార్ రెడ్డి పాల్గొన్నారు. అనంతరం స్థానిక మైనార్టీ నాయకులు షేక్ రఫీ సొంత నిధులతో మజీద్ దగ్గర సీసీ డ్రైన్‌ను శంకుస్థాపన చేయడం జరిగింది. ఈ సందర్భంగా ఆనం విజయకుమార్‌రెడ్డి మాట్లాడుతూ.. రంజాన్ పండుగను ముస్లిం కుటుంబాలు ఆనందోత్సాహాలతో జరుపుకోవాలని కోరుకున్నారు. అలాగే అల్లాహ్ దీవెనలు ప్రజలకు పుష్కలంగా ఉండాలని ప్రార్థిస్తున్నానని తెలియజేశారు. అదేవిధంగా ఇఫ్తార్ కార్యక్రమానికి నన్ను ఆహ్వానించిన 29వ డివిజన్ ముస్లిం సోదరులకు నా ప్రత్యేక ధన్యవాదాలు తెలియజేశారు. అలాగే ముస్లిం కుటుంబాలకు పేరుపేరున నా ముందస్తు రంజాన్ శుభాకాంక్షలు తెలియజేశారు. ఈ కార్యక్రమంలో 29వ కార్పొరేటర్ సత్తార్, 37 డివిజన్ కార్పొరేటర్ బొబ్బల శ్రీనివాస్ యాదవ్, రాష్ట్ర మైనారిటీ అధికార ప్రతినిధి అబ్దుల్ సలీం, మాజీ కార్పొరేటర్ నెల్లూరు మదన్ మోహన్ రెడ్డి, జిల్లా అధికార ప్రతినిధి రావు శ్రీనివాస్ రావు, జిల్లా సెక్రెటరీ ఆదిరెడ్డి, నెల్లూరు రూరల్ నియోజకవర్గ మైనారిటీ అధ్యక్షుడు అబ్దుల్ రజాక్, బూత్ కమిటీ అధ్యక్షుడు సుబ్బారెడ్డి, మేధావుల విభాగ అధ్యక్షుడు చంద్రమౌళి, గ్రీవెన్స్ సెల్ అధ్యక్షుడు ప్రదీప్, పబ్లిక్ సిటీ అధ్యక్షుడు వినోద్ కుమార్ రెడ్డి, నాయకులు నారాయణ రెడ్డి, చంద్రరెడ్డి, అశోక్ దాస్, రంజిత్ కిరణ్, శ్రీనివాస్, మైనారిటీ నాయకులు రియాజ్, రసూల్, ఖదీర్, ముజఫర్, షేక్ జాకీర్ హుస్సేన్, జూబీర్, ఆరిఫ్, రఫీ, మల్కీ, ఇలియాజ్, షమీ, షఫీ, నిసర్, ముజీబ్, నెల్లూరు రూరల్ నియోజకవర్గ నాయకులు, కార్యకర్తలు పాల్గొన్నారు.

## 'పి4 సర్వే' వార్డు సభల ద్వారా లబ్ధిదారుల గుర్తింపు



**నెల్లూరు కార్పొరేషన్, మేజర్‌న్యూస్ :** ప్రభుత్వ, దాతల, ప్రజల భాగస్వామ్యంతో రూపొందించిన పి4 సర్వే కార్యక్రమం ద్వారా అత్యంత నిరుపేదలను గుర్తించి,వారి జీవన ప్రమాణలను పెంచేందుకు గాను రాష్ట్ర ప్రభుత్వం నిర్దేశించిన పి4 సర్వే వార్డు సభల ద్వారా నెల్లూరు నగరపాలక సంస్థ పరిధిలోని లబ్ధిదారులను గుర్తించనున్నామని వివిధ డివిజనుల ప్రజా ప్రతినిధులు పేర్కొన్నారు. నెల్లూరు నగరపాలక సంస్థ పరిధిలోని 54 డివిజన్లలో పి4 సర్వే వార్డు సభలను మంగళవారం పటిష్టంగా నిర్వహించారు. ఈనెల 30వ తేదీ ఉగాది నాటి నుంచి సర్వే కార్యక్రమం ప్రారంభించానున్నారు. సర్వేలో భాగంగా వార్డు సచివాలయ కార్యదర్శులు ఇంటింటికి తిరిగి ప్రజలనుంచి సమాచారాన్ని సేకరించనున్నారు. సర్వే ద్వారా ప్రజల ఆర్థిక స్థితి, మౌలిక సదుపాయాలు, తదితర వివరాలను సేకరించి ఆన్‌లైన్ చేయించనున్నారు. అర్హులైన లబ్ధిదారులకు దాతల నుంచి ఆర్థికంగా చేయూతను అందించి ఆదరించనున్నారు. అదేవిధంగా వార్డు సచివాలయ కార్యదర్శి చేపడుతున్న ఇంటింటి వర్క్ ఫ్రమ్ హోమ్ సర్వే ద్వారా రాష్ట్ర వ్యాప్తంగా నిరుద్యోగ శాతం వివరాలను తెలుసుకుని అవసరమైన మేరకు ఉద్యోగాల కల్పనకు ప్రణాళికలు చేపట్టానున్నారు. పి4 వార్డు సభలలో స్థానిక డివిజను ప్రజా ప్రతినిధులు, స్థానిక నాయకులు, నగర పాలక సంస్థ నోడల్ అధికారులు, సిబ్బంది పాల్గొన్నారు.

## గ్రామ సమాఖ్యల్లో ఎన్యూమరేటర్లదే కీలకపాత్ర



**ఉదయగిరి, మేజర్‌న్యూస్ :** గ్రామ సమాఖ్య, పొదుపు సంఘాలను పటిష్ట పరిచేందుకు నూతనంగా నియమించిన ఎన్యూమరేటర్లేదే కీలకపాత్రని ఏపీఎం ఖాజారంతుల్లా పేర్కొన్నారు. మంగళవారం స్థానిక స్త్రీశక్తి భవనంలో మండల సమాఖ్య ఈసీ సమావేశాన్ని నిర్వహించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ.. ప్రతి గ్రామ సమాఖ్యకు ఐదు మంది ఎన్యూమరేటర్లను నియమించమన్నారు. వీరు గ్రామాల్లో సంఘాల పనితీరు, రుణాల రికవరీ, మంజూరు తదితర వివరాలు పర్యవేకిస్తారన్నారు. 2024-25 ఆర్థిక సంవత్సరానికి సంబంధించి రుణాల మంజూరు, రికవరీల్లో లక్ష్యాలు అధిమించామన్నారు. ఈ కార్యక్రమంలో సీసీలు ఆనిల్, శ్రీనివాసులు, రత్నక మారి తదితరులు పాల్గొన్నారు.

## ఫోక్సో చట్టంపై అవగాహన

**ఉదయగిరి, మేజర్‌న్యూస్ :** అత్యున్నత న్యాయస్థానాల ఆదేశాల మేరకు మండలంలోని దాసరిపల్లి గ్రామంలో మంగళవారం ఉయగిరి జూనియర్ సివిల్ జడ్జి కోర్టు న్యాయాధికారి అంజయ్య ఫోక్సో చట్టంపై ప్రజలకు అవగాహన కల్పించారు. చట్టం విధివిధానాల గురించి వివరించి పోక్సో చట్టంలో కేసు నమోదైతే ఇబ్బందులు పడ్డాల్సి వస్తుందని వివరించారు. చట్టంపై ప్రతిఒక్కరు అవగాహన కలిగి ఉండాలన్నారు. ఈ కార్యక్రమంలో సర్పంచ్ సయ్యద్ గౌస్ మోహిద్దీన్, న్యాయవాదులు, కోర్టు నిబ్బంది తదితరులు పాల్గొన్నారు.

## గొర్రెల మందను ఢీకొట్టిన ట్రాలీ ఆటో

▶ అక్కడికక్కడే 11 మృతి, రెండు లక్షల ఆస్తి నష్టం



**మర్రిపాడు, మేజర్‌న్యూస్ :** నెల్లూరు-ముంబై జాతీయ రహదారిపై మర్రిపాడు మండలం, అచ్చమాంబ ఆలయం సమీపంలో గొర్రెల మంద పైకి ర్యాలీ ఆటో మంగళవారం దూసుకెళ్ళింది. ఒక్కసారిగా అమిత వేగంతో వస్తున్న ఆటో గొర్రెల మందను ఢీకొనడంతో 11 గొర్రెలు అక్కడికక్కడే మృతి చెందాయి. దీంతో ఆ రైతులకు 2లక్షలు రూపాయలు ఆస్థి నష్టం జరిగింది. ఈ ప్రమాదంలో గొర్రెల కాపారులు కుంభగిరి నాగయ్యకు తీవ్ర గాయాలు అవ్వగా, సన్ను రమణయ్యకు స్వల్ప గాయాలు అయ్యాయి. ప్రమాదం జరిగిన వెంటనే 108 ద్వారా ఆత్మకూరు ప్రభుత్వ వైద్యశాలకు తరలించారు. సమాచారం తెలుసుకున్న మర్రిపాడు పోలీసులు ప్రమాద ఘటన స్థలానికి చేరుకొని కేసు నమోదు చేసి దర్యాప్తు చేస్తామన్నారు. ప్రమాదానికి కారణమైన వాహనంను పోలీస్ స్టేషన్కు తరలించారు. మేతకోసం ఇర్లపాడు నుంచి వెంగంపల్లి సిరివెళ్లకి తీసుకెళ్తుండగా అచ్చమాంబ ఆలయంవద్ద ప్రమాదం చోటుచేసుకుంది.

## గేదెను ఢీ కొట్టిన కారు



**మర్రిపాడు, మేజర్‌న్యూస్ :** నెల్లూరు - ముంబై జాతీయ రహరహదారి పై సోమవారం రాత్రి పొంగూరు కండ్రిక సమీపంలో గేదెను ఓ కారు ఢీ కొట్టడంతో రోడ్డు ప్రమాదం సంభవించింది. బద్వేల్ వైపు నుండి నెల్లూరు వైపు వెళ్తున్న కారుకి గేదే అడ్డు రావడంతో గేదెను ఢీకొని ప్రమాదానికి కారు గురైంది. ఈ ప్రమాదంలో కారు గేదెను ఢీకొని పల్టీలు కొట్టి చెట్టుకి ఆనుకొని నిలబడింది. కారులో ఉన్న వారికీ గాయాలు కావడంతో 108 సాయంతో ఆసుపత్రికి తరలించారు. ప్రమాదానికి కారణమైన గేదె మృతి చెందింది. విషయం తెలుసుకున్న పోలీసులు సంఘటనా స్థలాన్ని పరిశీలించారు. ఈ మేరకు కేసు నమోదు చేసి దర్యాప్తు చేస్తున్నారు.

# బ్లూ ఎకానమీ అభివృద్ధికి వీఎస్‌యూలో అంతర్జాతీయ సదస్సు




**వెంకటాచలం, మేజర్‌న్యూస్ :** విక్రమ సింహపురి విశ్వవిద్యాలయంలోని మెరైన్ బయాలజీ విభాగం ఆధ్వర్యంలో 'బ్లూ రేవోల్యూషన్ ఇన్నోవాషన్స్ ఇన్ మెరైన్ సిస్టమ్స్ (బీఆర్ఐఎంఎస్-2025)' అంతర్జాతీయ సదస్సు విజయవంతంగా నిర్వహించబడింది. విశ్వవిద్యాలయ ఉపకులపతి ఆచార్య అల్లం శ్రీనివాసులు సముద్ర వ్యవస్థల అభివృద్ధిలో సాంకేతిక ఆవిష్కరణల ప్రాముఖ్యతను వివరించగా, అంతర్జాతీయ నిపుణుడు ప్రొఫెసర్ మనీల్ జఖారియా సముద్ర సంపదను సమర్థవంతంగా వినియోగించడం ద్వారా 'బ్లూ ఎకానమీ'లో కొత్త అవకాశాలను అన్వేషించాలని సూచించారు. డాక్టర్ ఎన్‌వి వినీత్ కుమార్ డీప్ ఓషన్ మిషన్ ప్రాముఖ్యతను వివరించగా, ఎన్‌వి రమణరెడ్డి సముద్ర పరిశ్రమల్లో పరి శోధన, ఆవిష్కరణల అవసరాన్ని హైలైట్ చేశారు. ప్రొఫెసర్ పి.హరిబాబు ఆధునిక సాంకేతికతలు, పర్యావరణ హిత విధానాల ప్రాముఖ్యతను వివరించగా, డాక్టర్ కె.సునీత విశ్వవిద్యాలయాలు, పరిశ్రమలు, పరిశోధనా సంస్థల మధ్య సమన్వయం కీలకమని పేర్కొన్నారు. కన్వీనర్ ఆచార్య సిహెచ్. విజయ నేతృత్వంలో నిర్వహించిన ఈ సదస్సుకు విశ్వ విద్యాలయ అధ్యాపకులు, పరిశోధకులు, విద్యా ర్థులు పెద్ద సంఖ్యలో హాజరై, సముద్ర పరిశ్ర మలో కొత్త ఆవిష్కరణలకు, పరిశోధనలకు, పారిశ్రామిక భాగస్వామ్యాలకు మార్గదర్శిగా నిలిచింది.

# ప్రతి ఇంటికి కరెంటు ఉచితంగా ఇవ్వాలి

## ఈడీని కోరిన రజక సంఘాల నేతలు



**నెల్లూరు సిటీ, మెజర్‌న్యూస్ :** నెల్లూరు జిల్లా బీసీ కార్పొరేషన్ ఈడీని వారి పిలుపుమేరకు రజకుల అభివృద్ధి కోసం, జిల్లాలో రజకుల స్థితిగతుల మీద చర్చించడం జరిగింది. రజకుల అభివృద్ధి కోసం ఎలా చేస్తే బాగుంటుందని ఈడి సలహాలు సూచనలు తీసుకోవడం జరిగింది. ఇందులో భాగంగా రజకుల అభివృద్ధి కోసం రజకులకు వాషింగ్ మిషన్లు కరెంటు లేక గ్యాస్ సంబంధించిన ఐరన్ బాక్స్‌లు తోపుడు బండ్లు క్లస్టర్ యూనిట్లు గ్రూపులుగా ఏర్పాటు చేసి పెద్ద వాషింగ్ మిషన్లు రోలింగ్ చేసే మిషన్లు 50 ఏళ్లకు పింఛన్లు, రజక కాలనీలు రజక కమ్యూనిటీ హాలు పూర్తి చేసుకునే ప్రతి ఇంటికి షాప్‌కి కరెంటు ఉచితంగా ఇవ్వాలని ఇవన్నీ వారి దృష్టికి తీసుకొని వెళ్లడం జరిగింది ఇవన్నీ ప్రభుత్వం దృష్టికి తీసుకెళ్లి రజకుల అభివృద్ధి కోసం ప్రభుత్వానికి తెలవపరిచి రజకులు అభివృద్ధి కోసం మీ వెంట ఉంటామని ఈడి మాట ఇవ్వడం జరిగింది. రజక సంఘం తరుపునుంచి ఆహ్వానం రావడంతో అందులో భాగంగా ఆంధ్రప్రదేశ్ రాష్ట్ర రజక సంఘం రాష్ట్ర ప్రధాన కార్యదర్శి, జిల్లా అధ్యక్షులు బీసీ సంక్షేమ సంఘం జిల్లా ప్రధాన కార్యదర్శి అయినటువంటి చిలకపాటి మాల్యాద్రి ఆధ్వర్యంలో జిల్లా కార్యదర్శి చిత్తలూరు రామయ్య, కోవూరు నియోజకవర్గ కార్యదర్శి నాగరాజు, అఖిలభారత్ మహా సంఘం జిల్లా అధ్యక్షులు కసుమూరు రమేష్, జిల్లా గౌరవ అధ్యక్షులు పాతపాటి రాధాకృష్ణ కలవడం జరిగింది.

# మల్లూరులో ప్లాస్టిక్ పై అవగాహన ర్యాలీ




**ముత్తుకూరు, మేజర్‌న్యూస్ :** ఆంధ్రప్రదేశ్ మత్స్య కళాశాల మల్లూరు గ్రామంలో జాతీయ సేవా పథకం ప్రోగ్రాం కార్యక్రమం మంగళవారం రెండో రోజుకు చేరుకుంది. ఈ సందర్భంగా వారం రోజులపాటు ఈ కార్యక్రమాన్ని నిర్వహిస్తున్న తరుణంలో జాతీయ సేవా పథకం ప్రోగ్రాం ఆఫీసర్స్ శ్రీవిద్య, త్రివేణిలు ప్లాస్టిక్ వినియోగం వల్ల జరిగే అనర్థాలపైన అవగాహన కార్యక్రమాన్ని జరిపారు. కళాశాల ఐఎఫ్ఎస్సి ఫైనల్ ఇయర్ విద్యార్థులు ఈ కార్యక్రమం పట్ల అవగాహన కలిగిస్తూ గ్రామంలో ర్యాలీ కార్యక్రమాన్ని నిర్వహించారు. అదే విధంగా గ్రామంలోని అన్ని విధుల్లో ఉన్నటువంటి చెత్తను తొలగిస్తూ ప్లాస్టిక్ పదార్థాలను ఏరివేశారు. ఈ సందర్భంగా ఈ కార్యక్రమం గురించి ప్రోగ్రాం ఆఫీసర్స్ మాట్లాడారు. మరో ఐదు రోజులపాటు ఈ కార్యక్రమం జరుగుతుందని తెలియజేశారు. ప్లాస్టిక్ వాడకం మూలంగా భూమి కలుషితం అయిపో తుందని తెలియజేశారు.

## నేడు ఉదయగిరికి ఎమ్మెల్యే రాక

**ఉదయగిరి, మేజర్‌న్యూస్ :** నియోజకవర్గ ఎమ్మెల్యే కాకర్ల సురేష్ బుధవారం ఉదయగిరికి రానున్నట్లు మండల టీడీపీ కన్వీనర్ చింతనబోయిన బయ్యన్న మంగళవారం ఓ ప్రకటనలో పేర్కొన్నారు. తొలుత మండల పరిషత్ కార్యాలయ నూతన భవనానికి శంకుస్థాపన చేస్తారన్నారు. అనంతరం స్థానిక స్త్రీశక్తి భవనంలో జరిగే మండల సర్వసభ్య సమావేశంలో పాల్గొంటారన్నారు. అలాగే ఆర్ అండ్ బీ అతిథిగృహంలో గ్రీవెన్స్ డే కార్యక్రమం నిర్వహించి సమస్యలపై ప్రజల నుంచి అర్జీలు స్వీకరించడం జరుగుతుందన్నారు. కావున టీడీపీ, బీజేపీ, జనసేన పార్టీల నాయకులు, కార్యకర్తలు పాల్గొనాలని ఆయన కోరారు.

# ట్రాఫిక్‌కి అంతరాయం కల్పిస్తే చర్యలు తప్పవు : ఎస్ఐ



**కావలి, మేజర్‌న్యూస్ :** కావలి పట్టణంలో చిరు వ్యాపారస్తులు రోడ్డు మార్జిన్ వ్యాపారస్తులు రోజు రోజుకి ప్రజలకు, వాహన రాకపోకల్లో అంతరాయం కలిగిస్తున్నట్లు మున్సిపల్ అధికారుల ద్వారా సమాచారాన్ని ఒకటో పట్టణ పోలీస్ స్టేషన్‌కు ఫిర్యాదు చేయడంతో సీఐ ఫిరోజ్ ఆదేశాల మేరకు వన్ టౌన్ ఎస్ఐ తన సిబ్బందితో మంగళవారం రోడ్డు మార్జిన్ వ్యాపారస్తులు, చిరు వ్యాపారస్తులను ఎక్కడ కూడా ట్రాఫిక్‌కి అంతరాయం లేకుండా పెట్టుకోవాలని ట్రాఫిక్ అంతరాయం కలిగించే విధంగా ఉంటే చట్టపరమైన చర్యలు తీసుకుంటామని, వారి జీవనోపాధి మేము అడ్డు కాదని, ఎక్కడ కూడా అంతరాయం కలిగించకుండా ట్రాఫిక్ నిబంధనలు పాటించాలని, ప్రజలకు వాహనదారులకు ఇబ్బంది లేకుండా ఉండాలని, సిబ్బందితో స్పెషల్ డ్రైవ్ నిర్వహించారు. ఈ కార్యక్రమంలో ఎస్ఐలు, సిబ్బంది పాల్గొన్నారు.

# పీఎంఏవై హౌసింగ్ నిర్మాణాలు సందర్శన



**ఇందుకూరుపేట, మేజర్‌న్యూస్ :** ఇందుకూరుపేట మండలం కొత్తూరు పంచాయతీలో పిఎంఏవై హౌసింగ్ కాలనీలో హౌసింగ్ పీడీ టి.వేణు గోపాల్ రావ్, హెూసింగ్ ఏఈ.డివి. సుబ్రహ్మణ్యం విజిట్ చేసి హౌసింగ్ లబ్ధిదారులకు ప్రభుత్వం అందచేస్తున్న, ఎన్డీఏ ప్రభుత్వం అందిస్తున్న అదనపు సహాయం (బీసీ రూ.50వేలు, ఎస్టీ రూ.75వేలు) గురించి వివరించి లబ్ధిదారులకు గృహ నిర్మాణాలను వేగవంతం చేయాలని తెలిపారు. ఈ కార్యక్రమంలో బీజేపీ మండల అధ్యక్షులు కైలాసం శ్రీనివాసులు రెడ్డి, హౌసింగ్ అసిస్టెంట్ మల్లికార్జున, డీఈవో ప్రతాప్ ,ఇంజనీరింగ్ అసిస్టెంట్స్ రఘు, హరీష్, లబ్ధిదారులు పాల్గొన్నారు.

# పర్మిషన్ లేని తెల్లరాయి యాడ్లు సీజ్



**సైదాపురం, మేజర్‌న్యూస్ :** సైదాపురం మండలంలోని రాగన్న రామాపురం పంచాయతీలో అక్రమంగా తెల్లరాయి త్రవ్వకాలు జరిపి ఎటువంటి యాడ్ పర్మిషన్ లేనటువంటి ఏరియాలలో స్టాకులు ఉంచి ఏ అర్ధరాత్రి అపరాత్రో లారీలకు తరలిస్తున్నారు. స్థానికుల సమాచారం మేరకు సమాచారం అందుకున్నటువంటి రెవెన్యూ సిబ్బంది సంఘటన స్థలానికి చేరుకొని అక్కడ ఉన్నటువంటి రెవెన్యూ అధికారి తిరుపతయ్య తెల్ల రాయి స్టాక్‌ను పరిశీలించి సదరు గ్రామంలో ఉన్నవారికి ఈ యొక్క స్టాక్‌ను ఎవరు కూడా ఎక్కడికి తరలించకూడదని, మేము ఈ స్టాక్‌ను సీజ్ చేస్తున్నామని గ్రామస్తులకు తెలిపి అలాగే మండల తహసిల్దార్‌కి సమాచారం ఇచ్చినట్టు వీఆర్వో తిరుపతయ్య తెలిపారు.

# ఉపాధిహామీ పనులు పరిశీలన : చల్లా



**వింజమూరు, మేజర్‌న్యూస్ :** వింజమూరు పాతూరు ప్రాంతంలోని ఉపాధి హామీ పథకం ద్వారా జరుగుతున్న ఫిష్ పాండ్ పనులను జిల్లా తెలుగుదేశం కార్యనిర్వాహక కార్యదర్శి చల్లా వెంకటేశ్వర్లు యాదవ్ పరిశీలించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ.. ముఖ్యమంత్రి చంద్రబాబునాయుడు ఉప ముఖ్యమంత్రి పవన్ కళ్యాణ్ కూలీలకు సరైన వేతనాలు కల్పించేందుకు ఉపాధి హామీ పథకాన్ని సద్వినియోగం చేసుకునే విధంగా కూలీలకు 300 రూపాయలు పొందే విధంగా ఆదేశాలు ఇచ్చారన్నారు. గ్రామాలలో కమ్యూనిటీ, వ్యక్తిగత ఆస్తులను కల్పించే దిశగా ఫారం ఫౌండ్స్ అమృత సరోవర్ ఫిష్పాండ్‌లు ట్రెంచులు సరిహద్దు కందకాలు పనులు చేపట్టడంతో రానున్న వర్షాకాలంలో సమృద్ధిగా నిల్వ ఉంచేందుకు అవకాశం ఉంటుందన్నారు. కేంద్రంగా పలువురు కూలీలు పనిచేసే ప్రాంతం నేల గట్టిగా ఉండడంతో కూలీలు సక్రమంగా పడడం లేదని ఆయన దృష్టికి తెచ్చారు. అవకాశం ఉన్నంత వరకు పనులు చేయండి కూలీలు ఆశించిన మేర వస్తాయని తెలిపారు. ఈ కార్యక్రమంలో గురజాల వాసు నాయుడు దిద్దిగుంట శ్రీనివాస్ రెడ్డి నీలం పెరుమాళ్ళు తదితరులు ఉన్నారు.

# రెడ్‌క్రాస్ సేవలను విస్తృత పరచాలి

**రెడ్ క్రాస్ నూతన పాలకమండలి ప్రమాణస్వీకారం : ముఖ్యఅతిథిగా ఆర్డీవో**



**కావలి, మేజర్‌న్యూస్ :** రెడ్‌క్రాస్ సేవలు విస్తృత పరచడానికి నూతన పాలకమండలి కృషి చేయాలని ఆర్డీఓ, రెడ్‌క్రాస్ కావలి శాఖ అధ్యక్షులు యం.సన్నీ వంశీకృష్ణ కోరారు. సోమవారం సాయంత్రం 7.00 గంటలకు కావలి రెడ్‌క్రాస్ నూతన కార్యవర్గంచే ఆర్డీఓ ప్రమాణస్వీకారం చేయించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ.. రెడ్‌క్రాస్ నూతన నియమ నిబంధనల మేరకు రాజకీయాలకు అతీతంగా, రెడ్ క్రాస్ ప్రాథమిక సూత్రాలకు కట్టుబడి ఉండేవారితో నూతన కమిటీని నియమించామని అన్నారు. నూతన పాలకమండలి ఉపాధ్యక్షులుగా డాక్టర్ బెజవాడ రవికుమార్, చైర్మన్‌గా డి.రవిప్రకాష్, వైస్ చైర్మన్‌గా కె.హరినారప రెడ్డి, కోశాధికారిగా ఆరికట్ల మధుసూదనరావు, సభ్యులుగా న్యాయవాది గొట్టిపాటి మనోరమ, అభయం సేవాసంస్థ నిర్వాహకురాలు ఇలింద్ర శ్రీవాణి, డాక్టర్ పి శ్రీధర్, తలస్సేమియా భవన నిర్మాణదాత ఏ రమేష్‌రెడ్డి, పోషక సభ్యులు, వస్త్రవ్యాపార ప్రముఖులు మద్దుల నరసింహారావు, రొటేరియన్ ఓరుగంటి వెంకటేశ్వర్లు, సామాజిక కార్యకర్త జెనిగర్ల మనోహర్, టీం సేవియర్స్ ప్రవీణ్, విపత్తునిర్వహణ శిక్షకులు బీదా లక్ష్మానంద, ఎస్కే అబ్దుల్ నయీమ్, బెజవాడ ప్రసన్నకుమార్ ప్రమాణస్వీకారం చేశారు. అనంతరం జరిగిన సమావేశంలో డాక్టర్ బెజవాడ రవికుమార్ ఇప్పటివరకు కావలి రెడ్‌క్రాస్ చేపట్టిన కార్యక్రమాలను వివరించారు. ఆర్డీఓ సన్నీ వంశీకృష్ణ మాట్లాడుతూ.. గత 25 సంవత్సరాలుగా కావలి రెడ్ క్రాస్ అభివృద్ధికి కృషి చేసిన దాతలు, పోషకులు, సభ్యులకు అభినందనలు తెలిపారు. రక్తకేంద్రం, యోగ శిక్షణ, మరణానంతర సేవలు, తలసేమియా డే కేర్ సెంటర్, విపత్తు నిర్వహణ తదితర సేవలతో కావలి రెడ్ క్రాస్ కు రాష్ట్ర స్థాయి గుర్తింపు రావడం, త్వరలో కాన్సర్ వ్యాధిపై అవగాహన, నివారణ, చికిత్స కార్యక్రమం ప్రారంభించడం ప్రశంసనీయమని పేర్కొన్నారు. ఐతే సామాజిక సమస్యలపై కూడా కమిటీ దృష్టి సారించాలని అన్నారు. అభివృద్ధికి దూరంగా ఉన్న చల్లా యానాదుల సమగ్ర అభివృద్ధికి ప్రణాళికలు రూపొందించాలని అన్నారు. వేసవి విపత్తు నిర్వహణ, ఉపశమన చర్యలు ప్రారంభించాలని కమిటీ సభ్యులను కోరారు. ఈ సమావేశంలో ఆర్డీఓ కార్యాలయ ప్రాంగణంలోని బాలికల వసతి గృహ సముదాయాన్ని దత్తత తీసుకుని అక్కడి విద్యార్థినులకు విద్య, వైద్య, ఇతర కనీస వసతులు సమకూర్చే బాధ్యతను అభయం శ్రీవాణి, గొట్టిపాటి మనోరమలకు, యానాదుల స్థితిగతులపై సర్వే మరియు ఆధార్ కార్డులను ఇప్పించే బాధ్యత టీం సేవియర్స్ ప్రణీత్‌కు, వార్డు సచివాలయ సిబ్బందికి విపత్తు నిర్వహణపై శిక్షణ ఇచ్చే బాధ్యతను బి.లక్ష్మనందకు అప్పగించారు. ఈ కార్యక్రమంలో జిల్లా రెడ్‌క్రాస్ పాలకమండలి సభ్యుడు కలికి శ్రీహరి రెడ్డి పాల్గొన్నారు.

# ఘనంగా మేకపాటి అభినవ్ రెడ్డి జన్మదిన వేడుకలు



**వింజమూరు, మేజర్‌న్యూస్ :** వింజమూరు పాత బస్టాండ్ సెంటర్లో వైస్సార్సీపీ నాయకులు ఉదయగిరి నియోజకవర్గం వైస్సార్సీపీ పార్టీ ఇన్‌చార్జ్ మేకపాటి రాజగోపాల్ రెడ్డి తనయుడు మేకపాటి అభినవరెడ్డి జన్మదిన వేడుకలు ఘనంగా నిర్వహించారు. కేక్‌కట్ చేసి సంబరాలు జరుపుకున్నారు. అనంతరం మాశిలామణి హాస్పిటల్, సామాజిక ఆరోగ్య కేంద్రంలో రోగులకు ఫ్రూట్స్ పంపిణీ చేశారు. ఈ సందర్భంగా జిల్లా ఉపాధ్యక్షులు పల్లాల కొండారెడ్డి, చిన్ని కృష్ణారెడ్డి మాట్లాడుతూ.. యువ నాయకుడు, ప్రజాదరణ కలిగిన వ్యక్తిగా అందరి మన్ననలను చురగొనీ, యువతకు ఆదర్శవంతంగా నిలిచిన యువకెరటం అభినవ్ రెడ్డి అని వారు పేర్కొన్నారు. రాబోవు రోజుల్లో వైఎస్సార్సీపి యంగ్ డైనమిక్ లీడర్ మాజీ ముఖ్యమంత్రి వైయస్ జగన్మోహన్‌రెడ్డి ఆశీస్సులతో యువ నాయకుడు అభినవరెడ్డి అడుగుజాడలో నడుస్తూ మంచి నాయకుడుగా ఎదగాలని, ఆ దేవుని ఆశీస్సులు మెండుగా ఉండాలని కోరుకుంటున్నారు ఈ కార్యక్రమంలో మండల కన్వీనర్ రేవు నూరి శ్రీనివాస్ రెడ్డి వైఎస్ఆర్ కాంగ్రెస్ పార్టీ జిల్లా ఉపాధ్యక్షులు పల్లాల కొండారెడ్డి ఉదయగిరి మార్కెట్ కమిటీ మాజీ చైర్మన్ మద్దూరి చిన్నికృష్ణారెడ్డి, జేసీఎస్ మాజీ కన్వీనర్ పల్లాల ప్రసాద్ రెడ్డి చీమల హాజరత్ రెడ్డి ఓ యానాదయ్య దాది బత్తిన అంకిరెడ్డి సూరం వినోద్ రెడ్డి చైతూ, సాంబ, మోహన్, శ్రీకాంత్ తదితరులు వైఎస్ఆర్సిపి నాయకులు కార్యకర్తలు అభిమానులు పాల్గొన్నారు.

# ముగిసిన వికసిత్ భారత్ యూత్ పార్లమెంట్-2025

**రాష్ట్రస్థాయికి ఎంపికైన ప్రతిభావంతులు**



**వెంకటాచలం, మేజర్‌న్యూస్ :** విక్రమ సింహపురి విశ్వవిద్యాలయం జాతీయ సేవా పథకం ఆధ్వర్యంలో నిర్వహించిన వికసిత్ భారత్ యూత్ పార్లమెంట్–2025 కార్యక్రమం రెండో రోజు విజయవంతంగా ముగిసింది. నెల్లూరు, ప్రకాశం, తిరుపతి జిల్లాల నుంచి 75 మంది విద్యార్థులు పాల్గొని 'ఒకే దేశం – ఒకే ఎన్నిక' అనే అంశంపై తమ అభిప్రాయాలను ప్రదర్శించారు. ప్రొఫెసర్ విజయనంద్ కుమార్‌బాబు, జిల్లా రిటైర్డ్ బీసీ వెల్ఫేర్ ఆఫీసర్ వెంకటప్పయ్య, నెహ్రూ యువ కేంద్ర కోఆర్డినేటర్ మహేంద్ర రెడ్డి, కోటా సునీల్ కుమార్‌లు జ్యూరీగా వ్యవహరించి, ప్రతిభ కనబరిచిన టాప్ 10 మంది విద్యార్థులను రాష్ట్రస్థాయి యూత్ పార్లమెంటుకు ఎంపిక చేశారు. విశ్వవిద్యాలయ ఉపకులపతి ఆచార్య అల్లం శ్రీనివాసరావు విజేతలకు ప్రశంసా పత్రాలు అందజేస్తూ, విద్యార్థుల బుద్ధిబలం, ప్రసంగ కౌశలాలను ప్రశంసించారు. రిజిస్ట్రార్ డాక్టర్ కె. సునీత భవిష్యత్తులో విద్యార్థులు ఉన్నత విద్యలో రాణించి జిల్లా గౌరవాన్ని పెంచాలని సూచించారు. ఈ కార్యక్రమానికి యూనివర్సిటీ ఎన్ఎస్ఎస్ కోఆర్డినేటర్ డాక్టర్ ఉదయ్ శంకర్ అల్లం, డాక్టర్ బీవీ సుబ్బారెడ్డి సమన్వయకర్తలుగా వ్యవహరించారు. విద్యార్థులు ఉత్సాహంగా పాల్గొన్న ఈ కార్యక్రమం వారికి కొత్త అవకాశం, మార్గదర్శకత్వాన్ని అందించింది.

## ఎరువుల దుకాణాలపై విజిలెన్స్ దాడులు



**పొదలకూరు, మేజర్‌న్యూస్ :** మండలంలోని తాటిపర్తి శ్రీ వెంకటేశ్వర ఫర్టిలైజర్స్ అండ్ పెస్టిసైడ్స్ దుకాణంపై మంగళవారం విజిలెన్స్, వ్యవసాయ శాఖ అధికారులు సంయుక్తంగా దాడులు నిర్వహించారు. ఈ దాడుల్లో ఈపాస్‌లోని స్టాక్‌కు గోడౌన్ లోని నిల్వలకు తేడాలు ఉన్నట్లు గుర్తించి 344 బస్తాల ఎరువులు సీజ్ చేసి 6ఏ కేసు నమోదు చేయడం జరిగింది. సీజ్ చేసిన ఎరువుల విలువ రెండు లక్షల 92వేల 360లుగా నిర్ధారించారు. ఈ దాడుల్లో విజిలెన్స్ ఏవో వేణుగోపాల్, సీఐ నరసింహారావు, ఏసీటి ఓ విష్ణు రావు, పొదలకూరు మండల వ్యవసాయ అధికారి వాసు పాల్గొన్నారు.

## సచివాలయ భవనాలు పరిశీలన



**అనుమసముద్రంపేట, మేజర్‌న్యూస్ :** మండలంలోని అనుమసముద్రం ఏఎస్పేట గ్రామాల్లో గత ప్రభుత్వ హయాంలో నిర్మించిన సచివాలయ భవనాలను మంగళవారం క్వాలిటీ కంట్రోల్ అధికారులు పరిశీలించారు. ఈ సందర్భంగా అనుమసముద్రం ఏఎస్పేట గ్రామాల్లోని నిర్మించిన సచివాలయ భవనం, రైతు భరోసా కేంద్రం, విలేజ్ హెల్త్ క్లినిక్ భవనాలను క్వాలిటీ కంట్రోల్ జేఈ రామకృష్ణ ఆధ్వర్యంలో తనిఖీ చేపట్టారు. ఈ సందర్భంగా పూర్తిస్థాయిలో కొలతలు నాణ్యత తదితర అంశాలపై పరిశీలించారు. ఈ కార్యక్రమంలో పంచాయతీరాజ్ ఏఈ షేక్ ఖాదర్ మస్తాన్ సిబ్బంది పాల్గొన్నారు.

## జమాతే ఇస్లామిక్ హింద్ ఆధ్వర్యంలో ఇఫ్తార్ విందు



**ఉదయగిరి, మేజర్‌న్యూస్ :** షాదీమంజిల్‌లో మంగళవారం జమాతే ఇస్లామిక్ హింద్ ఉదయగిరి శాఖ ఆధ్వర్యంలో హిందూ, ముస్లిం సోదరులకు ఇఫ్తార్ విందు ఏర్పాటు చేశారు. ఈ సందర్భంగా జమాతే ఇస్లామిక్ హింద్ జిల్లా అధ్యక్షుడు షేక్ ఇస్మాయిల్ ఖురాన్ యొక్క ఆవశ్యకత రంజాన్ ఉపవాసాల విశిష్టతను వివరించారు. కార్యక్రమంలో ఎస్ఐలు ఇంద్రసేనారెడ్డి, శ్రీనివాసులు, టీడీపీ రాష్ట్ర మైనారిటీ సెల్ ఉపాధ్యక్షుడు రియాజ్, టీడీపీ, వైసీపీ మండల కన్వీనర్లు బయ్యన్న, ఓబులరెడ్డి, వైద్యులు వేణుగోపాల్, శివరాం, జమాతే ఇస్లామిక్ హింద్, ఎస్ఐవో, ఐవోఎం సభ్యులు సిద్దిఖ్, లియాబత్, నందానీ, ఇందాదుల్లా, అజరుల్లా, మునాఫ్, మసూద్, రఫీ, ఉపాధ్యాయులు తదితరులు పాల్గొన్నారు.

## 29 మందికి ఉద్యోగ అవకాశాలు

**ఉదయగిరి, మేజర్‌న్యూస్ :** స్థానిక మేకపాటి రాజమోహన్‌రెడ్డి ప్రభుత్వ డిగ్రీ కళాశాలలో మంగళవారం ఏపీ స్కిల్ డెవలప్మెంట్ కార్పొరేషన్, ఎంప్లాయిమెంట్ కార్యాలయం, సీడాప్ల ఆధ్వర్యంలో వైఎన్కో ఇన్ఫోటెక్, పేటీఎం తదితర కంపెనీలు నిరుద్యోగ యువతీ, యువకులకు జాబ్ మేళా నిర్వహించారు. ఈ జాబివే ళాలో 53 మంది నిరుద్యోగులు హాజరు కాగా 29 మందిని ఉద్యోగాలకు ఎంపిక చేశారు. ఈ కార్యక్రమంలో కళాశాల ప్రిన్సిపాల్ డాక్టర్ ఎల్.నారాయణస్వామి, స్కిల్ డెవలప్మెంట్ ఆధికారి అబ్దుల్ ఖయ్యూం, అధ్యాపకులు తదితరులు పాల్గొన్నారు.

# వైద్య సేవలో భేష్.. మల్టీ పర్పస్ హెల్త్ అసిస్టెంట్లుగా ప్రమోషన్

- అభినందించిన వైద్య ఆరోగ్యశాఖ
- 7మంది ఏఎన్ఎంలకు మల్టీపర్పస్ హెల్త్ అసిస్టెంట్లుగా పదోన్నతి



**ముత్తుకూరు, మేజర్‌న్యూస్ :** గ్రామీణ ప్రాంతాల్లో పల్లె వాసులకు రాష్ట్ర ప్రభుత్వ వైద్య ఆరోగ్యశాఖ ముత్తుకూరు ప్రాథమిక ఆరోగ్య కేంద్రం పరిధిలో పనిచేస్తున్న గ్రామ సచివాలయాల గ్రేడ్-3 ఏఎన్ఎంలు (మహిళ ఉద్యోగస్తులు)గా పనిచేస్తున్న ఏడు మంది వైద్య సేవల్లో భేష్‌గా రాణించారు. ప్రభుత్వం కల్పిస్తున్న వైద్యాన్ని ప్రజలకు సకాలంలో అందించారు. ఈ నేపద్యంలో వైద్య ఆరోగ్య శాఖ ఏడు మంది ఏఎన్ఎంలకు మల్టీ పర్పస్ హెల్త్ అసిస్టెంట్లుగా ప్రమోషన్ ఇచ్చింది. ఈ సందర్భంగా మంగళవారం వైద్య ఆరోగ్య శాఖ మెడికల్ ఆఫీసర్లు దేవి కృప, చందన ప్రియ ఆధ్వర్యంలో మల్టీ పర్పస్ హెల్త్ అసిస్టెంట్లుకు ఆత్మీయ సన్మాన కార్యక్రమాన్ని జరిపారు. సాలువాలు కప్పి ఘనంగా సన్మానించారు. అనంతరం అభినందించినారు. పి.వెంకటమ్మ, దేవి, ఏ.ధన లక్ష్మి,కే శైలజ, పి.ఉషారాణి, జి.రోజ్ మేరీ, ఎన్.రమాదేవి వివిధ ప్రాంతాలకు బదిలీ అయినారు. ఈ కార్యక్రమాన్ని ఉద్దేశించి మెడికల్ ఆఫీసర్ డాక్టర్ దేవికృప మాట్లాడారు. గ్రామ సచివాలయాల్లో పనిచేస్తున్న వీరందరికీ ప్రమోషన్ వచ్చినప్పటికీ ప్రస్తుతం రాష్ట్ర ప్రభుత్వం ఆదేశాల మేరకు ఉన్నచోటే విధులు నిర్వహించాలని తెలియజేశారు. ఈ కార్యక్రమంలో సిహెచ్ఓ షుక్కూర్, సీనియర్ అసిస్టెంట్ శేషగిరిరావు, హెల్త్ అసిస్టెంట్ బూదురు బాలకృష్ణ, సిబ్బంది తదితరులు పాల్గొన్నారు.

# అధ్యాపకుని పై విచారణకు రానున్న విచారణ కమిటీ



**కావలి, మేజర్‌న్యూస్ :** కావలి విక్రమ సింహపురి యూనివర్సిటీ కావలి పీజీ కళాశాలలో విద్యార్థినుల మహిళ అధ్యాపకుల పట్ల అసభ్యం కరంగా ప్రవర్తించుచున్నారని ఇటీవల ఒక అధ్యాపకునిపై ఆరోపణలు ఉన్నాయి. ఈ ఆరోపణలపై విచారించేందుకు యూనివర్సిటీ ఉన్నత అధికారులు ఒక కమిటీని నియమించింది. ఈ కమిటీ సభ్యులు మంగళవారం కావలి విక్రమ సింహపురి యూనివర్సిటీ నుంచి విచారణ కమిటీ సభ్యులు కావలికి రానున్నారు విచారణ కమిటీ సభ్యుల రాక కోసం బాధితులు గత కొన్ని రోజుల నుండి ఎదురు చూస్తూ ఉండడం విశేషం. ఆరో ఆరోపణలు ఎదుర్కొంటున్న అసిస్టెంట్ ప్రొఫెసర్ పై కమిటీ సభ్యుల ముందు తమ

## సభ్యులు బాధితుల పక్షాన కమిటీ సభ్యులు అండగా ఉంటారా

సమస్యలను వివరించేందుకు బాధితులు సిద్ధంగా ఉన్నారు. అయితే పీజీ కళాశాలలో అసిస్టెంట్ ప్రొఫెసర్‌గా పని చేయుచున్న ఆ కీచక అధ్యాపకుడి రాజకీయ పలుకుబడి తోపాటు సాక్షాలను తారుమారు చేయగల సమర్థుడని కాబట్టి వ్యక్తిగత పేరు ప్రతిష్టలు ఉండడంతో కమిటీ సభ్యులతో ఏదో ఒకరికంగా లాలూచీ పడతారని బాధితులు తమ అభిప్రాయాన్ని వ్యక్తపరుస్తున్నారు. నిజంగా విచారణ కమిటీ సభ్యులు నిజానిజాలను నిర్భయంగా విచారించి బాధితులకు న్యాయం చేస్తారా.. లేదా.. అనేది ప్రశ్నార్థకం.. అంతేకాకుండా కమిటీ సభ్యులలో ఆరోపణలు ఎదుర్కొంటున్న అధ్యాపకుని సమీప బంధువు విచారణ కమిటీలో వినడం ఉండడం కొంచెం అనుమా నాలకు ఆద్యం పోస్తుంది. విచారణ చేస్తే సమయంలో వ్యక్తిగతంగా విచా రించి ఆ బాధితుల వాంగ్మూలాన్ని రికార్డ్ చేస్తే నిజంగా బాధితులకు న్యాయం జరుగుతుందని, వారి వాదన అయితే మంగళవారం విచారణ కమిటీలు వస్తున్నాయా.. రాలేదా.. అనే అనుమానాలు ఉన్నాయి. ఏది ఏమైనా అప్పటికి బాధితులకు మంగళవారం జరిగే విచారణ కమిటీలు న్యాయం జరుగుతుందని ప్రజల్లో ఇటు బాధితులలో విశ్వాసం గట్టిగా ఉందని తెలిపారు. ఆరోపణలు ఎదుర్కొంటున్న అధ్యాపకుడిని కాపాడేం దుకు యాజమాన్యం, కమిటీ సభ్యులు ప్రయత్నం చేస్తే విశ్వసనీయత ఏంటో ఈ సమాజానికి అర్థమవుతుందని బాధితుల పట్ల కమిటీ సభ్యులు అండగా ఉండాలని ప్రజలు, ప్రజాసంఘాలు, బాధితులు కోరుకుంటున్నారు.

# హామీలను నెరవేర్చేదిశగా కూటమిప్రభుత్వం అడుగులు

## మంత్రి ఆనం రామనారాయణరెడ్డి



**ఆత్మకూరు, మేజర్‌న్యూస్ :** పేదల సంక్షేమం, అన్నిప్రాంతాల అభివృద్ధి, అన్నివర్గాల సంక్షేమం సంకల్పంగా, ఎన్నికల సమయంలో ఇచ్చిన అన్ని హామీలను అమలు చేయాలన్న లక్ష్యంగా తమ కూటమి ప్రభుత్వం అడుగులు వేస్తుందని ఆత్మకూరు శాసనసభ్యులు, రాష్ట్ర దేవాదాయశాకా మంత్రి ఆనం రామనారాయణరెడ్డి పేర్కొన్నారు. పేదలకు ఎలాంటి కష్టంరాకూడదన్న ఉద్ధేశ్యంతో ప్రభుత్వం వివిద రకాల సంక్షేమ ఫలాలను అంది స్తుందన్నారు. గత ప్రభుత్వం మిగిల్చిన అప్పులను చెల్లిస్తూనే తామిచ్చిన ప్రతి హామీని నెరవేర్చేదిశగా ప్రభుత్వం ప్రయాణిస్తుందని మంత్రి ఆనం పేర్కొన్నారు. ఇప్పటికే ఎన్టీయార్‌భరోసా పెన్షన్లు మూడునుండి నాలుగువేలకు పెంచి పంపిణీ చేస్తున్నామని, మహిళలకు ఉచితంగా 3వంట గ్యాస్ సిలిండర్లను అందిస్తున్నామని ఆయన పేర్కొన్నారు. గత ప్రభుత్వం కేంద్ర ఆర్థికసంఘ నిధులను పంచాయతీలకు ఇవ్వకుండా పంచాయతీ వ్యవస్థను నిర్వీర్యం చేసిన దశనుండి 15వ ఆర్థికసంఘ నిధులను నేరుగా పంచాయతీలకే పంపిన ప్రభుత్వం తమదని రామనారాయణరెడ్డి వెల్లడించారు. తల్లికివందనం పథకం ద్వారా బడికెళ్ళే ప్రతి బిడ్డకు 15వేలరూపాయల వంతున కుటుంబంలోని బిడ్డలందరికీ అందిస్తామని ఆయన తెలిపారు. రైతులకు అన్నదాత సుఖీభవ పేరుతో 20వేల రూపాయలను మూడు విడతలుగా అందిస్తామని పేర్కొన్నారు. అప్పులకుప్పగా మారిన రాష్ట్రాన్ని ఆర్థికంగా గాడినపెడుతూ ఒక్కొక్క హామీని క్రమక్రమంగా నెరవేరుస్తున్నా మని మంత్రి వివరించారు. ప్రధానమంత్రి, కేంద్ర మంత్రుల సహకారంతో పోలవరం ప్రాజెక్టును పూర్తిచేస్తామన్నారు. రాజధాని అమరావతి నిర్మాణం ప్రారంభమైందని, కళకళలాడే రోజులు వస్తున్నాయన్నారు. శాసనసభకు గౌరవమివ్వని, ప్రజాతీర్పుకు తిలోదకాలిస్తూ ప్రజాస్వామ్య విలువలకు పాతర వేసిన ప్రతిపక్షాన్ని ప్రజలు శాశ్వతంగా బహిష్కరిస్తాని ఆయన పేర్కొన్నారు. శాసనసభకు హాజరుకాకుండా పత్రికా సమావేశాల ద్వారా ప్రశ్నిస్తూ శాసనసభద్వారా సమాధానం చెప్పమని కోరడం విడ్డూరంగా ఉందని, ప్రజలతీర్పును అవహేళన చేయడమేనని ఆనం పేర్కొన్నారు. ఈ విధమైన వింతపోకడలను అప్రజాస్వామిక విధానాలను విడనాడాలని ఆయన ప్రతిపక్షానికి సూచించారు. ఆత్మకూరు నియోజకవర్గ సర్వతోముఖాభివృద్ధికి ఇచ్చిన మాటప్రకారం తాను ప్రత్యేక శ్రద్ధ, పట్టుదలగా కృషిచేస్తున్నానని, త్వరలో పెద్దఎత్తున అభివృద్ధి కార్యక్రమాలకు శ్రీకారం చుట్టనున్నామని ఆయన పేర్కొన్నారు. విద్య, వైద్యం, మౌళికవసతులుకు అత్యంత ప్రాధాన్యత ఇస్తున్నామని, ఆత్మకూరు మున్సిపాలిటీని ఆదర్శవంతంగా అభివృద్ధి చేస్తామని, నియోజకవర్గంలో ప్రజల సంక్షేమానికి, అభివృద్ధికి సమప్రాధాన్యత ఇస్తూ నిధులు సాధించి చర్యలు తీసుకుంటామమని, అందుకు ప్రజాప్రతినిధులు, అధికారులు సహకారమివ్వాలని ఆనం రామనారాయణరెడ్డి కోరారు.

# సహా చట్టంపై అవగాహన పెంచుకోవాలి

- సామాజక వేత్త మాలకొండ రెడ్డి



**జలదంకి, మేజర్‌న్యూస్ :** సమాచార హక్కు చట్టాన్ని పటిష్టంగా అమలు చేసి అవనీతిని నియంత్రించాలని లోక్సత్త ఉద్యమ సంస్థ రాష్ట్ర కమిటీ సభ్యులు ఎం.మాలకొండారెడ్డి కేంద్ర రాష్ట్ర ప్రభుత్వాలను కోరారు. ప్రజాస్వామ్యంలో అధికారం సొమ్ము ప్రజల దని పాలనా సమాచార హాక్కు ప్రజల ప్రాథమిక హక్కు అని పోరాడి సాధించుకున్నారు 2005లో కేంద్ర ప్రభుత్వం ఈ సహా చట్టాన్ని తీసుకోరావడం జరిగిందన్నారు. ఈ చట్టం అమలు చేసి 19 సంవత్సరాలు అయిందని తెలిపారు ఈ సహ చట్టం ప్రకారం సెక్షన్ 4, 1బి ప్రకారం ప్రతి ప్రభుత్వ కాత్యాలయం దగ్గర ఈ సమాచారాన్ని అందుబాటులో ఉంచాలన్నారు. అడిగిన సమాచారాన్ని పోరులకి 30రోజుల్లో ఇవ్వాలన్నారు. నిర్లక్ష్యం చేసిన జాప్యం చేసిని 25వేల రూపాయల వరకు అపరాధ రుసుము వేయొచ్చు అన్నారు. ఈ చట్టం అమలు జరపడం వలన పరిపాలనలో పారదర్శకత్వం ఏర్పడి అవినీతిని నియంత్రించి ప్రజలకు మెరుగైన సేవలు అందుతాయన్నారు.

## బలహీనవర్గాలకు తోడుగా..

# అమ్మ చారిటబుల్ ట్రస్ట్



**ఇందుకూరుపేట, మేజర్ న్యూస్ :** కోవూరు నియోజక వర్గం ఇందుకూరు పేట మండలం కుడితి పాలెం గ్రామం కాకర్ల దిబ్బ నివాసి తెలుగుదేశం పార్టీ కార్యకర్త తిరంశెట్టి సీనయ్య (40)గత కొద్దిరోజులుగా అనారోగ్యంతో బాధపడుతూ 25వ తేదీన మృతి చెందడం జరిగింది. కోవూరు ఎమ్మెల్యే ప్రశాంతి అమ్మ స్ఫూర్తితో ఏర్పాటు చేసిన అమ్మ చారిటబుల్ ట్రస్ట్అమ్మ చారిటబుల్ ట్రస్ట్ అధ్యక్షులు కుడితి పాలెం తెలుగుదేశం పార్టీ యువ నాయకులు దొడ్ల మల్లికార్జున్ మృతుని కుటుంబానికి 5వేల రూపాయలు మట్టి ఖర్చులకు ఇవ్వడం జరిగింది.

## సమయపాలన పాటించండి : ఐసిడిఎస్ సూపర్వైజర్



**అనుమసముద్రంపేట, మేజర్‌న్యూస్ :** మండలంలోని అంగనవాడి కేంద్రాలలో సిబ్బంది సమయపాలన పాటించాలని, రికార్డులను సక్రమంగా ఉండేలా చూడాలని ఏఎస్పేట సెక్టార్ వన్ ఐసిడిఎస్ సూపర్వైజర్ విజయలక్ష్మి పేర్కొన్నారు. మంగళవారం మండల కేంద్రమైన ఏఎస్పేటలోని అంగనవాడి కేంద్రంలో సెక్టార్ సమావేశాన్ని నిర్వహించారు. ఈ సందర్భంగా సూపర్వైజర్ విజయలక్ష్మి మాట్లాడుతూ.. అంగన్వాడీ కేంద్రాల్లో సమయపాలన పాటిస్తూ చిన్నారులకు ప్రభుత్వం అందించే పౌష్టికాహారాన్ని అందించాలని సూచించారు. అలాగే రికార్డులను సక్రమంగా నిర్వహించాలని పేర్కొన్నారు. అలాగే సెక్టార్ పరిధిలోని హసనాపురం శ్రీ కొలను అక్బరాబాదు గ్రామాల్లోని అంగన్‌వాడి కేంద్రాల్లో హెల్పర్ పోస్టులు ఖాళీగా ఉన్నాయని తెలిపారు. అలాగే కాకర్లపాడు గ్రామంలోని అంగన్వాడీ టీచర్ పోస్టు ఖాళీగా ఉన్నట్లు తెలిపారు. ఈ పోస్టుల విషయమై జిల్లా అధికారులకు నివేదిక పంపడం జరిగిందని పేర్కొన్నారు. అలాగే పోషణ్ సాక్ష్యం ద్వారా మండలంలోని వేల్పుల గుంట, హసనాపురం, గుంపర్లపాడు1, శ్రీ కొలను2, అక్బరాబాదు, జువ్వలగుంటపల్లి గ్రామాల్లోని అంగన్ వాడి కేంద్రాలకు తాగునీరు వసతి టాయిలెట్ ఇంకుడు గుంతలు నిర్మాణం కోసం ప్రభుత్వం నిధులు మంజూరు చేయడం జరిగిందని తెలిపారు. అలాగే మండలంలోని నాలుగు అంగన్వాడీ కేంద్రాలకు కిచెన్ రూమ్స్ మంజూరైనట్లు పేర్కొన్నారు. సొంత అంగనవాడి భవనాలు ఉన్నవాటికి మాత్రమే నిధులు మంజూరు అయినట్లు సూపర్వైజర్ విజయలక్ష్మి తెలిపారు. ఈ కార్యక్రమంలో సెక్టార్ పరిధిలోని అంగన్వాడీ టీచర్లు పాల్గొన్నారు.

# అరిచిగీపెడుతున్నా ధాన్యం అమ్మకాలు ప్రవేటుకే




**ఆత్మకూరు, మేజర్‌న్యూస్ :** ప్రభుత్వం ధాన్యం కొనుగోలుకు నిబంధనలు సరళీకృతం చేయడంతోపాటు పలు సౌకర్యాలు, కనీసమద్ధతు ధర ప్రకటించి ఆమేరకు కొనుగోలు చేస్తున్నా, విరివిగా రైతులకు అందుబాటులో ధాన్యం కొనుగోలు కేంద్రాలను ప్రారంభించినా రైతులు మాత్రం అధికంగా ప్రవేటు దళారులనే ఆశ్రయిస్తూ ప్రవేటు వ్యాపారులకే తక్కువధరలకే విక్రయిస్తున్నట్లుగా కన్పిస్తోంది. ప్రభుత్వ నిబంధనల ప్రకారం ఇక్రాప్ చేయించుకోవడం, ఇకెవైసి చేయించుకొని ఉండడం, సకాలంలో గోతాలు సమకూర్చకపోతుండడం తదితర కారణాలతో రైతులు తమ పొలాల్లోనే ఎలాంటి రికార్డులు లేకుండానే తమ ధాన్యాన్ని విక్రయించి నగదు పొందుతున్నారు. ఆత్మకూరు ప్రాంతంలో పరిశీలిస్తుంటే మండలంలో 11 ధాన్యం కొనుగోలు కేంద్రాలను ప్రభుత్వం ప్రారంభించింది. ఈ కేంద్రాల్లో రైతులు తమ ధాన్యాన్ని విక్రయిస్తే రైతులకు గిట్టుబాటు లభిస్తుందని, ప్రవేటుబారినపడి నష్టపోరాదని స్థానిక ఆర్డీవో భూమిరెడ్డి పావని, తహశిల్దారు వి.సుధీర్, మండల వ్యవసాయాధికారి కె.కిషోర్‌బాబు, తదితరులు ప్రకటనలద్వారా, కరపత్రాలద్వారా, సదస్సుల ద్వారా కోరుతూ ముమ్మర ప్రచారం గావించారు. ఆంధ్రప్రదేశ్ రైతుసంఘ ప్రతినిధులు రైతులకు ధాన్యం కొనుగోళ్ళలో ఏమాత్రం నష్టం లేకుండేలా, ఆంక్షలపేరుతో ఇబ్బందిపెట్టే పరిస్థితి లేకుండేలా చూడాలని జిల్లా, డివిజన్, మండల అధికారులతో మాట్లాడారు. ప్రభుత్వం కల్పిస్తున్న సౌకర్యాలను గురించి రైతులకు వివరించారు. అయినా ఎక్కువమంది ప్రవేటువైపే మొగ్గు చూపుతూ నష్టపోతున్నారు. ఈపరిస్థితిని గమనించిన రైతుసంఘ జిల్లా నాయకుడు లక్కు కృష్ణప్రసాద్ ప్రభుత్వం ఏర్పాటు చేసిన ధాన్యం కొనుగోలు కేంద్రాల్లోనే రైతులు తమ ధాన్యం విక్రయించాలని కోరుతున్నారు. వరికోతలు ముమ్మరమయ్యాయని, రైతులు పండించిన ధాన్యం కొనుగోలు కోసం జిల్లాలో 300 కొనుగోలు కేంద్రాలను ప్రభుత్వం ఏర్పాటు చేసిందని ఆయన చెబుతున్నారు. ఇక్రాప్ నమోదు చేసుకున్న రైతులు ఈ కొనుగోలు కేంద్రాల్లో ధాన్యం పుట్టి 19720 రూపాయలు, 19500 రూపాయలకు కొనుగోలు చేస్తున్నారని, తేమశాతం కూడా 17శాతంలోపు ఉంటే ఈధరలకు కొనుగోలు చేసేలా ప్రభుత్వం నిర్ణయించిందని, ఎలాంటి తరుగు ఇవ్వనవసరం లేదని, తేమశాతం 17కన్నా అధికంగా ఉంటే క్వింటాలుకు ఒక కిలో ధాన్యం అదనంగా ఇచ్చేలా జిల్లా కలెక్టర్ నిర్ణయించారని ప్రసాద్ చెబుతున్నారు. ధాన్యం అమ్మకాలకు గోతాలు, రవాణాలారీలను ప్రభుత్వమే సమకూర్చేలా నిర్ణయించిందని ఆయన రైతులకు వివరించారు. ధాన్యం కొనుగోలు కేంద్రాల్లో పుట్టికి 850కిలోలు కాగా దళారులు, మిల్లర్ల వలలో పడి పుట్టికి 920కిలోల వంతున ఇస్తూ దోపిడీకి ఉరవుతున్నారని ఆయన పేర్కొన్నారు. అదీగాక పుట్టి ధాన్యం 18వేల రూపాయలకే విక్రయిస్తూ పుట్టికి 1500 రూపాయలు నష్టపోతున్నారని, ఈవిషయాన్ని రైతులు గమనించి ప్రభుత్వ కొనుగోలు కేంద్రాల్లోనే విక్రయించాలని ప్రసాద్ కోరుతున్నారు. ప్రభుత్వం ఇచ్చిన అవకాశాలను సద్వినియోగం చేసుకోవాలని, తాత్కాలిక ఆలోచనలతో నష్టపోరాదని ప్రసాద్ రైతులను కోరారు.

# మైదానాలు లేక ఆటలకు ఆటంకాలు




**ఆత్మకూరు, మేజర్‌న్యూస్ :** ఆత్మకూరు ప్రాంతంలో తగు మైదానాలు, ఆటస్థలాలు లేక ఆటలు, క్రీడలకు ప్రోత్సాహం కరువైందని సర్వత్రా వాపోతున్నారు. విద్యాసంస్థల్లో కానీ, ఇతర ప్రాంతాల్లో కానీ తగిన మైదానాలు, ఆటస్థలాలు లేవు. ఆటలు, క్రీడలను ప్రోత్సహించాలన్న లక్ష్యంగా 13 సంవత్సరాల క్రితం అప్పటి ఆత్మకూరు శాసనసభ్యులు, ఉమ్మడి ఆంధ్రప్రదేశ్ ఆర్థికశాఖామాత్యులు ఆనం రామనారాయణరెడ్డి ఆత్మకూరులో స్టేడియం నిర్మాణానికి ఒకకోటి రూపాయలు నిధులు మంజూరు చేయించి టెండర్ ప్రక్రియను పూర్తిచేయించి పనులు ప్రారంభింపజేశారు. స్టేడియం నిర్మాణం కొంతవరకు పూర్తయి నిలిచిపోయింది. అనంతరం వచ్చిన పాలకులు ఎవ్వరూ ఈ స్టేడియం నిర్మాణం గురించి కనీసం యోచించిన దాఖలాలు లేవు. ఏదేని ఆటలు, క్రీడల పోటీల సందర్భంగా ప్రజాప్రతినిధులు అతిథులుగా హాజరుకావడం, తాము ఆటలు, క్రీడలకు అధికప్రాధాన్యత ఇస్తామని, క్రీడామైదానాలను, పార్కులను వృద్ధిచేస్తామని ప్రకటించడం, కరతాళధ్వనులతో జనాలు సంబరపడడం, అనంతరం నేతలు ఏమాత్రం ఆ విషయం గురించి పట్టించుకొనకపోవడం పరిపాటిగా మారింది. యువత ఏదేని పొలాల్లో కాసింత విశాలంగా జాగా కన్పిస్తే అక్కడ ఆటలాడుకోవడం కన్పిస్తుంటుంది. విద్యార్థులైతే పట్టణంలోని ప్రభుత్వ ఉన్నత పాఠశాల మైదానంలో తీరికవేళల్లో ఆటలాడుకోవడం జరుగుతుంది. అంతేతప్ప నిర్దిష్టమైన ఆటమైదానం లేదా స్టేడియం లేకపోవడం అత్యంత అసౌకర్యంగా ఉంటోంది. 13సంవత్సరాలుగా అర్ధాంతరంగా నిర్మాణం నిలిచిపోయిన స్టేడియం గురించి పాలకులు కానీ, అధికారులు కానీ ఏమాత్రం పట్టించుకొనకపోవడం అత్యంత విడ్డూరంగా ఉంది. కొంతమేరకు నిధులు వెచ్చించి నిర్మాణం జరిగిన స్టేడియం గురించి పాలకులకు ఎందుకు పట్టదని పదేపదే పట్టణవాసులు ప్రశ్నిస్తూనే ఉన్నా ఫలితం లేకపోయింది. కాగా ఆనాడు ఆత్మకూరుకు స్టేడియం నిర్మాణానికి నిధులు మంజూరు చేయించిన ఆత్మకూరు అభివృద్ధిప్రదాత ఆనం రామనారాయణరెడ్డి తాజాగా ఆత్మకూరు ఎమ్మెల్యేగా ఎన్నికై రాష్ట్ర దేవాదాయశాఖా మంత్రిగా కొనసాగుతున్నారు. గతంలో దాదాపు 2500కోట్ల రూపాయలతో ఆత్మకూరులో అనేక అభివృద్ధికార్యక్రమాలు చేసిన రామనారాయణరెడ్డి ఈదపా కూడా నియోజకవర్గ సమగ్రాభివృద్ధికి ప్రత్యేకంగా కృషి చేస్తున్నారు. ఆయన ఈ స్టేడియం గురించి దృష్టిసారించి పూర్తిచేయించి విద్యార్థులు, యువతకు ఆటలు, క్రీడలకు అవకాశం కల్పించాలని సర్వత్రా కోరుతున్నారు.

## నాటు సారాపై అవగాహన కార్యక్రమం

**బోగోల, మేజర్‌న్యూస్ :** బోగోలు మండలం తహసిల్దార్ కార్యాలయంలో తహసిల్దార్ సురేష్ బాబు ఆధ్వర్యంలో నవోదయం 2.0 అవగాహన సదస్సు కార్యక్రమంలో భాగంగా నాటు సారా తయారీ అమ్మకాలపై అవగాహన కార్యక్రమాన్ని తాసిల్దార్ కార్యాలయంలో ఎక్సేంజ్ సీఐ శ్రీనివాసరావు, ఎంపీడీవో సుబ్రహ్మణ్యం, ఫారెస్ట్ అధికారి సుమన్ నిర్వహించారు. ఈ సందర్భంగా మండల తహసిల్దార్ సురేష్ బాబు మాట్లాడుతూ.. బోగోలు మండలం లోని గ్రామాల్లో ఎక్కడైనా నాటు సారా తయారి మరియు విక్రయాలు జరిపిన చట్టరీత్యా నేరమని అలాంటి వారిపై చట్టపరమైన చర్యలు తప్పవని తెలిపారు. గ్రామాల్లో ఎక్కడైనా చట్ట వ్యతిరేకంగా నాటు సారాయి తయారు చేస్తుంటే ఎక్సైంజ్ అధికారులకు సమాచారం అందించాలని, సమాచారం ఇచ్చిన పేర్లను గోప్యంగా




ఉంచుతామని తెలిపారు. ఈ కార్యక్రమంలో వెలుగు ఏపీఓ ఎక్సైజ్ పోలీస్ అధికారులు, ఫారెస్ట్ అధికారులు తదితరులు పాల్గొన్నారు.

## మైనర్ బాలికపై లైంగిక దాడి కేసులో..

# నిందితుడికి జీవిత ఖైదు

**నెల్లూరు లీగల్, మేజర్‌న్యూస్ :** మహిళలపై మైనర్ బాలికలపై ఉమ్మడి నెల్లూరు జిల్లాలో గతంలో జరిగిన అనే లైంగిక దాడులలో నిందితులపై నేరం నిరూపణ కావడంతో పోలీసులు పెట్టిన కేసులు విచారణలో రుజువై నిందితులకు కఠిన శిక్షలు పడుతున్నాయి. తిరుపతి జిల్లా కోట మండలం గోవిందపల్లి గ్రామానికి చెందిన ఆరవ తరగతి చదువుతున్న పది సంవత్సరాల వయసుగల మైనర్ బాలికపై మేకల శ్రీనివాసులు అనే యువకుడు దారుణంగా లైంగిక దాడికి పాల్పడినట్లు ఆరోపణలు సాక్ష్యాదారాలతో రుజువైనందున అతనికి యావజ్జీవ శిక్షతోపాటు వివిధ సెక్షన్ల కింద 23వేల రూపాయల జరిమానా విధిస్తూ నెల్లూరు ఫోక్సో కోర్ట్ స్పెషల్ జడ్జ్ సిరిపిరెడ్డి సుమ మంగళవారం తీర్పు చెప్పారు. కేసు వివరాలు ఇలా ఉన్నాయి. కోట మండలం గోవిందపల్లి గ్రామానికి చెందిన 10 ఏళ్ల వయసు గల బాధిత బాలిక స్థానిక జిల్లా పరిషత్ హైస్కూల్లో ఆరో తరగతి చదువుతుండేది. ఈ నేపథ్యంలో 2023 ఏప్రిల్ 18 బాధిత బాలిక ఉదయం 10:30 గంటల సమయంలో వూరి వాళ్ళతో కలసి సమీప యెరావు గుంట దగ్గర చేపలు పడుతోంది. కాగా అదే గ్రామానికి చెందిన నిందితుడు మేకల శ్రీనివాసులు ఒంటరిగా ఉన్న బాధిత బాలికపై ఎలాగైనా లైంగిక దాడి జరపాలన్న దురుద్దేశంతో ఆ బాలికను సమీప చెట్ల పొదల్లోకి తీసుకెళ్లాడు. అక్కడ బాధిత బాలికను బెదిరించి ఆమెపై దారుణంగా లైంగిక దాడి చేశాడు. ఈ సంఘటనతో రక్తసిక్తమైన ఆ బాధిత బాలిక ఏడుస్తూ ఇంటికొచ్చి తనతల్లికి చెప్పింది. తల్లి చుట్టుపక్కల వారికి చెప్పి సంఘటనా స్థలానికి వెళ్ళగా నిందితుడు పారిపోయాడు. ఈ సంఘటనపై బాధిత బాలిక తల్లి పోలీసులకు ఫిర్యాదు చేసింది. దీనిపై పోలీసులు కేసు నమోదు చేసి సమగ్ర విచారణ జరిపి నిందితుడు మేకల శ్రీనివాసులపై కోర్టులో చార్జి షీటు దాఖలు చేశారు. కేసు విచారణ అనంతరము న్యాయమూర్తి తీర్పు చెప్పారు. కేసును అప్పటి తిరుపతి దిశ పోలీస్ స్టేషన్ డీఎస్పీ రామరాజు దర్యాప్తు చేశారు. ఈ కేసుకు సంబంధించి కోర్టులో లైజన్ ఆఫీసర్‌గా ఏఎస్ఐ మొహమ్మద్ అహ్మద్ బాదుషా వ్యవహరించారు. ప్రాసిక్యూషన్ తరపున స్పెషల్ పబ్లిక్ ప్రాసిక్యూటర్ దూబిశెట్టి చంద్రశేఖర్ వాదించారు.

## కార్మికులు, జర్నలిస్టులు, అంగన్‌వాడీ, ఆశా కార్యకర్తలకు రాయితీతో రక్తపరీక్షలు



**ఆత్మకూరు, మేజర్‌న్యూస్ :** ఆత్మకూరు పట్టణంలో తమ ల్యాబ్‌ను ప్రారంభించి 29సంవత్సరాలు పూర్తయిన సందర్భంగా వివిద రకాల కార్మికులు, అంగన్‌వాడీ, ఆశా కార్యకర్తలు, జర్నలిస్టులకు 25శాతం రాయితీతో రక్తపరిక్షలు నిర్వహిస్తామని స్తానిక అపోలో క్లినికల్ ల్యాబరేటరి అధినేత షేక్ సంధాని పేర్కొన్నారు. ఆయన మంగళవారం విలేకరులతో మాట్లాడుతూ.. వివిద ప్రజా,కార్మిక సంఘాలతో అనుబంధం కలిగిన తాను అందరి సహకారంతో 29సంవత్సరాలుగా విజయవంతంగా తమ ల్యాబ్‌ను కొనసాగిస్తున్నానని, ఈ సందర్భంగా వివిద వర్గాలవారికి తనవంతుగా నేటినుండి 25శాతం రాయితీతో రక్తపరిక్షలు నిర్వహించేలా నిర్ణయించానని, ఈ అవకాశాన్ని వారంతా వినియోగించుకోవాలని ఆయన కోరారు. 3దశాబ్ధాలుగా ఆత్మకూరులో ఈప్రాంత ప్రజలకు నాణ్యమైన, ఖచ్చితమైన వ్యాధినిర్ధారణ పరిక్షలు చేస్తూ వైద్యుల, వైద్యనిపుణుల, ప్రజల మన్ననలు పొందానని ఆయన పేర్కొన్నారు. విశ్రాంత ఉద్యోగులకు 30శాతం రాయితీతో రక్తపరిక్షలు చేస్తున్నానని, దాన్ని కొనసాగిస్తూనే మున్సిపల్, బీడీ, బేల్దారి, ఆటో కార్మికులు, ఉపాధిహామీ కార్మికులు, అంగన్‌వాడీ కార్యకర్తలు, ప్రింట్, ఎలక్ట్రానిక్, యుట్యూబ్ జర్నలిస్టులు, ఆశాకార్యకర్తలకు కూడా 25శాతం రాయితీతో రక్తపరిక్షలు చేస్తామని, ఈ నిర్ణయం పూర్తికాలం కొనసాగిస్తానని సంధాని పేర్కొన్నారు. గతంలో దేశవసేవలో తరించిన మాజీ సైనికులకు స్వాతంత్ర్య దినోత్సవం నాడు ఉచితంగా రక్తపరిక్షలు చేశానని, రెండునెలలకొకదపా జనవిజ్ఞనవేదిక ఆధ్వర్యంలో నిర్వహించే వైద్యశిబిరంలో నామమాత్రపు రుసుముతో మధుమేహ పరిక్షలు చేస్తున్నానని కూడా ఆయన పేర్కొన్నారు. తనవంతుగా పేద,మద్య తరగతి వర్గాలకు సేవలందించాలన్న సంకల్పంతో 25శాతం రాయితీతో రక్తపరిక్షలు చేసేలా నిర్ణయించుకున్నానని, ఆయా వర్గాలవారు ఈ అవకాశాన్ని సద్వినియోగం చేసుకోవాలని సంధాని కోరారు. అధునాతన పరికరాలతో నిర్వహిస్తున్న తమ ల్యాబ్‌ను ఆత్మకూరు పట్టణంలోని ఎల్ఆర్‌పల్లి రామాలయం వీధిలోకి మార్చామని ఆయన పేర్కొన్నారు. ల్యాబ్‌వద్దకు రాలేనివారి ఇళ్లవద్దనే రక్తాన్ని సేకరించి పరిక్షలు చేసే సదుపాయాన్ని కూడా తాము కల్పిస్తున్నామని సంధాని తెలిపారు.

# నాణ్యమైన విద్యకు మెరుగైన అవకాశం

- శ్రీ సుబ్రహ్మణ్య నవోదయ అకాడమీ
- ఆరుగురు విద్యార్థులకు నవోదయలో స్థానం



**వింజమూరు, మేజర్‌న్యూస్ :** నాణ్యమైన విద్యకు తెలివైన అవకాశంగా వింజమూరులో నూతనంగా ఏర్పాటుచేసిన శ్రీ సుబ్రహ్మణ్య నవోదయ అకాడమీ నిలిచింది. అకాడమీ డైరెక్టర్ బి.సుబ్రహ్మణ్య రాజు ఆలోచనకు ప్రతిరూపంగా నిలిచింది. మొట్టమొదటిసారిగా ఉదయగిరి నియోజకవర్గంలోని వింజమూరు నందు నవోదయ అకాడమీ ఏర్పాటు చేసి అత్యధిక సీట్లు సాధించిన సంస్థగా స్థానాన్ని పొందింది. గత జనవరి నెల 18వ తేదీన జరిగిన నవోదయ ప్రవేశ పరీక్షలలో 36 మంది విద్యార్థులు తన సంస్థలో శిక్షణ పొంది పరీక్షకు హాజరుకాగా వారిలో ఆరు మంది అత్యధిక మార్పులు సాధించే నవోదయ విద్యాలయాల్లో సీట్లు సాధించారు సీట్లు సాధించిన విద్యార్థులుడి రేగాన్ సరోల్ సిహెచ్ మన్విత్, టి.లోకేష్, కే.దేవి, శ్రీ హర్షిని, ఎన్.వెంకట జితేష్, ఏ.నిఖిల్ సీట్లు సాధించి తమ ప్రతిభను నిరూపించుకున్నారు. చిన్నారుల విజయానికి చిహ్నంగా సంస్థ ముందు బాణాసంచా పేల్చిఆనందాన్ని వ్యక్తం చేర్చారు. ఈ సందర్భంగా డైరెక్టర్ రాజు మాట్లాడుతూ.. నూతనంగా ఏర్పాటు చేస్తున్న మా సంస్థ నందు మొట్టమొదటి బ్యాచ్‌గా 6 మంది విద్యార్థులు సీటు సాధించడం గర్వకారణంగా ఉందన్నారు. భవిష్యత్తులో మరింత మంది విద్యార్థులకు అవకాశం కలిగే విధంగా శిక్షణఅందజేస్తామని తెలిపారు. అంతేకాకుండా మా సంస్థ నందు ఎంసెట్, సైనిక్ శిక్షణ కార్యక్రమాలు కూడా చేపట్టనున్నట్లు ఆయన తెలిపారు.

# నెలాఖరు వరకు ఆస్తి పన్ను వడ్డీపై 50శాతం రాయితీ : కమిషనర్



**నెల్లూరు కార్పొరేషన్, మేజర్‌న్యూస్ :** ఆస్తి పన్ను పై వడ్డీలో 50శాతం రాయితీ ఇస్తున్నట్లు రాష్ట్ర మున్సిపల్ శాఖ ఉత్తర్వులను జారీ చేసిందని నెల్లూరు నగరపాలక సంస్థ కమిషనర్ సూర్యతేజ మంగళవారం ఒక ప్రకటనలో తెలియజేశారు. ప్రజల నుంచి వచ్చిన విజ్ఞప్తులకు తోడు పేరుకు పోయిన కోట్లాది రూపాయల మొండిబకాయిల వసూళ్ల కోసం రాయితీ నిర్ణయాన్ని తీసుకున్నట్లు కమిషనర్ తెలియజేశారు. ఈ సదావకాశాన్ని సద్వినియోగం చేసుకొని ఆస్తి పన్ను బకాయిదారులంతా ఈ నెలాఖరులోపు బకాయిలను చెల్లించి,రాయితీ వెసులుబాటును పొందాలని కమిషనర్ సూచించారు. ఈ మేరకు జీవో ఉత్తర్వులను కమిషనర్ వివరించారు. పురపాలక సంఘాలు, నగరపాలక సంస్థల్లో ఇంటిపన్ను, ఖాళీ స్థలాలపై పన్నులు సకాలంలో అనగా మొదటి అర్ధసంవత్సరానికి జూన్ నెలఖారులోపు, రెండవ అర్ధసంవత్సరానికి డిసెంబర్ నెలాఖరులోపు పన్ను చెల్లించనియెడల 2శాతం వడ్డీతో కలిపి చెల్లించవలసి ఉంటుంది. అయితే పన్ను చెల్లింపుదారుల నుండి వచ్చిన విజ్ఞప్తుల మేరకు, పురపాలకసంఘాలలో పేరుకుపోయిన పన్ను బకాయిల వసూలు మెరుగుపరుచుటకు, ఆస్తిపన్ను, ఖాళీ స్థలాల పన్ను బకాయిలను 31.03.2025 లోపు ఒకేసారి ఏకమొత్తంలో చెల్లింపు చేసినట్లయితే, అట్టి చెల్లింపుదారులకు వడ్డీ 50శాతం రాయితీని కల్పిస్తూ రాష్ట్ర ప్రభుత్వం జీవో ఎంఎస్ఎం నెం.46ను తేదీ:25.03.2025 ద్వారా ఉత్తర్వులు జారీ చేసింది. ఈ ఆదేశాల ప్రకారం ఆస్తి, ఖాళీ స్థలాల పన్ను బకాయిలను అనగా ఈ ఆర్థిక సంవత్సరం వరకు ఉన్న బకాయిలు, ఈ ఆర్థిక సంవత్సరం పన్ను బకాయిలను 50శాతం వడ్డీతో 31.03.2025 లోపు ఒకేసారి ఏకమొత్తంలో చెల్లించి మిగతా 50శాతం వడ్డీ రాయితీని పొందవచ్చు. ఈ సదుపాయం ఈ ఆర్థిక సంవత్సరంలో ఇప్పటికే పన్ను బకాయిలు లేకుండా వడ్డీతో పాటు చెల్లించిన వారందరికీ కూడా వర్తించును, సదరు వడ్డీలో 50శాతం రాబోవు ఆర్థిక సంవత్సర పన్నులకు జమ కాబడును. కావున రాష్ట్ర ప్రభుత్వం కల్పించిన ఈ సదవకాశాన్ని రాష్ట్రంలో గల అన్ని మునిసిపల్ కార్పొరేషన్స్, మునిసిపాలిటీలు, నగర పంచాయతీలలో గల ప్రజలు వినియోగపరుచుకొని మీ యొక్క ఆస్తి, ఖాళీ జాగా పన్ను బకాయిలని 50శాతం వడ్డీతో ఒకే సారి తేది. 31.03.2025 లోపు చెల్లించి పురపాలక సంఘ అభివృద్ధిలో పాలు పంచుకోవాలిసిందిగా కోరడమైనది. ఇప్పటిదాకా వడ్డీతోపాటు కలిపి ఆస్తి పన్నులు చెల్లించిన యజమానులకు రాబోవు అర్ధ సంవత్సరానికి ఇంటి పన్ను యందు 2025-26 ఆర్థిక సంవత్సరానికి గాను సర్దుబాటు అవుతుందని కమిషనర్ తెలియజేశారు.

# ప్రభుత్వం జీఓ విడుదల చేస్తే.. రైతాంగా సమస్యలకు పరిష్కారం

## తహసిల్దార్ శ్రావణ్ కుమార్



**కావలి, మేజర్‌న్యూస్ :** రాష్ట్రంలో ప్రభుత్వం నూతనంగా ప్రవేశపెట్టనున్న 'సాదా బైనామా' అనే జీవోను రవిడుదల చేయనుందని కావలి తహసిల్దార్ శ్రావణ్ కుమార్ తెలిపారు. ఈ 'సాదా బైనామా' యొక్క ముఖ్య ఉద్దేశం రాష్ట్రంలో ఉన్న అనేకమంది రైతుల సమస్యలు 90శాతం తీర్చేందుకు సిద్ధంగా ఉన్నట్లు తెలిపారు. అలాగే గతంలో 'సాదా బైనామా' చేసుకొనుటకు ప్రభుత్వం ఒక జీవోను ఇవ్వడం జరిగింది. జీవో వలన చాలా మంది రైతులకు ప్రయోజనం చేకూర్చుందని కోరిందని తెలిపారు. కానీ ఆ జీవోను కొంతకాలం మాత్రమే ఉంచి మరల ఆ జీవోన్ని నిలిపివేయడం జరిగింది. అయితే రాష్ట్ర ప్రభుత్వం త్వరలో మరల ఈ సాదా బైనామా రైతులు సమస్యలపై జీవోను విడుదల చేయనున్నదని, దీనివల్ల రైతుల భూ సమస్యలు పూర్తిగా పరిష్కరించేందుకు అవకాశం ఉంటుందని తెలిపారు. ఈ జీవోను ప్రభుత్వం ఏ విధంగా అయితే రీసర్వేని ప్రారంభిం చి అది పూర్తయ్యేంతవరకు ఈ జీవో అమలులో ఉంటుందని, అదేవిధంగా 'సాదా బైనామా' జీవోను సమస్యలు పరిష్కారం అయ్యేంత వరకు ఉంచితే రైతులకు భూ సమస్యలు అనేవి రావని స్పష్టంగా తెలిపారు. 'ఈ సాదా బైనామా' యొక్క ముఖ్యఉద్దేశం గతంలో రైతులు కొంత మంది దగ్గర పొలాన్ని కొనుగోలు చేసి ఉంటారు. అగ్రిమెంట్ చేసినవారు చనిపోవడం లేకపోతే వారు ఉండకపోవడమో.. మరి అగ్రిమెంట్ చేసుకున్నోళ్లు చనిపోవడం, సమస్యలు ఎక్కువగా రాష్ట్రం లోనూ మన నియోజకవర్గంలోనే ఉన్నాయి. 'ఈ సాదా బైనామా' జీవోను ప్రభుత్వం విడుదల చేస్తే ఈ సమస్యలన్నిటికీ పరిష్కారం లభిస్తుందని, ఈ నూతన ప్రభుత్వం రైతులకు ఒక అవకాశం మరల కల్పిస్తుందని ఈ అవకాశాన్ని రైతులు సద్వినియోగం చేసుకుంటే ఎక్కడ ఏ గ్రామంలో ప్రాంతం వారైనా సరే వివాదాలు లేకుండా సమస్యలను సున్నితంగా పరిష్కరిం చేందుకు ఈ ప్రభుత్వం ఈ అవకాశాన్ని రైతులకి కల్పిస్తుందని, త్వరలో ఈ జీవోని ప్రభుత్వం విడుదల చేయడం ద్వారా రైతుల సమస్యలు తీరి పోతాయని ఆశాభావం వ్యక్తం చేస్తున్నట్లు తహసిల్దార్ శ్రావణ్ కుమార్ తెలిపారు.

# మార్చి 31 లోపు ఆస్థి పన్ను చెల్లించండి : 50 శాతం రాయితి పొందండి




**బుచ్చిరెడ్డిపాలెం, మేజర్‌న్యూస్ :** సకాలంలో ఆస్థి పన్ను చెల్లించి అభివృద్ధిలో భాగస్వాములు కావాలని బుచ్చిరెడ్డి పాళెం మున్సిపల్ ఛైర్ పర్సన్ మోర్ల సుప్రజ మురళి పట్టణ ప్రజలకు విజ్ఞప్తిచేశారు. మార్చి 31వ తేదీ లోపు ఇంటి పన్ను, పట్టణ పరిధిలోని ఖాళీ స్థలాల పన్ను చెల్లించిన వారికి 50 శాతం రాయితి కల్పిస్తూ ముఖ్యమంత్రి చంద్రబాబు నాయుడు తీసుకున్న నిర్ణయాన్ని సద్వినియోగం చేసుకోవాలని కోరారు. ఈ కార్యక్రమంలో బుచ్చి పట్టణ మున్సిపల్ కమీషనర్ డి.బాలకృష్ణ, వైస్ చైర్మన్ పఠాన్ నస్రీన్ పాల్గొన్నారు.

# సాహితీవేత్త గండికోట సుధీర్‌కు అరుదైన గౌరవం



**బుచ్చిరెడ్డిపాలెం, మేజర్‌న్యూస్ :** బుచ్చిరెడ్డిపాలెం రామచంద్రపురం ప్రభుత్వ స్కూల్లో పనిచేస్తున్న ఉపాధ్యాయులు సాహితీవేత్త గండికోట సుధీర్ కుమార్‌కు అరుదైన గౌరవం లభించింది. 28న చెన్నైలోని మద్రాసు విశ్వ విద్యాలయం తెలుగు శాఖ నిర్వహించనున్న ఉగాది ఉత్సవానికి మూడు దశాబ్దాలుగా తెలుగు సాహితీ రంగంలో విశిష్ట సేవలందిస్తున్న రామచంద్రపురం ప్రాథమిక పాఠశాల ఉపాధ్యాయులు సాహిత్య వేత్త గండికోట సుధీర్ కుమార్ ను ఆహ్వానించారు. ఉగాది ఉత్సవంలో నిర్వహించనున్న అష్టావధానం, ఇష్టావధానం, కవి సమ్మేళ పుస్తకావిష్కరణ కార్యక్రమానికి హాజరు కానున్నారు.

# వేదగిరి లక్ష్మి నరసింహస్వామి వారిని దర్శించుకున్న ఆర్‌పీఎఫ్ ఇన్స్‌ఫెక్టర్ జనరల్



**నెల్లూరు రూరల్, మేజర్‌న్యూస్ :** నెల్లూరు రూరల్ మండలం నరసింహ కొండపై వేంచేసియున్న వేదగిరి లక్ష్మి నరసింహస్వామి వారిని అమ్మవారిని ఆర్‌పీఎఫ్ ఇన్స్‌ఫెక్టర్ జనరల్ సికింద్రాబాద్ అరోమా సింగ్ ఠాగూర్ కుటుంబ సభ్యులతో కలిసి దర్శించుకుని ప్రత్యేక పూజలు చేశారు. ముందుగా వారికి ఆలయ మర్యాదలతో స్వాగతం పలికిన అనంతరం ప్రత్యేక పూజలు నిర్వహించి ఆలయ అర్చకులు ఆలయ చరిత్రను వివరించగా ఆలయ కార్యనిర్వహణాధికారి వేమూరి గోపి శేషవస్త్రం, ప్రసాదాలు అందజేశారు. ఈ కార్యక్రమంలో కార్యనిర్వహణాధికారి వేమూరి గోపి, ప్రధాన అర్చకులు భాస్కరా చార్యులు, అర్చకులు రాఘవా చార్యులు, అర్చక సిబ్బంది, దేవస్థాన సిబ్బంది పాల్గొన్నారు.

# ఆర్థిక మంత్రి పయ్యావులని కలిసిన ఎమ్మెల్సీ బీదా



**కావలి, మేజర్‌న్యూస్ :** జాతీయ తెలుగుదేశం పార్టీ ప్రధాన కార్యదర్శి ఎమ్మెల్సీ బీదా రవిచంద్ర యాదవ్ మంగళవారం విజయవాడ అతిథి గృహంలో రాష్ట్ర ఆర్థిక శాఖ మాత్యులు మర్యాదపూర్వకంగా కలిసి శాలువాతో సత్కరించి, పూల బుక్కేను అందించి, ఎమ్మెల్సీ ఎన్నిక ఏకగ్రీవం కావడంలో సహకరించినందుకు ధన్యవాదాలు తెలియజేశారు. అనంతరం రాష్ట్ర రాజకీయ పరిస్థితులను గురించి కొద్దిసేపు ఇరువురు మాట్లాడుకున్నారు.

# పాఠశాలకే దక్కిన ఆక్రమణకు గురైన స్థలం



**చేజర్ల, మేజర్‌న్యూస్ :** చేజర్ల మండలంలోని కొల్లపపనాయుడు పల్లి గ్రామం పాత ఎలిమెంటరీ స్కూలు స్థలం ఆక్రమణ గురి అయ్యిందంటూ పలు దఫాలుగా గ్రామస్తుల నుండి ఉన్నతాధికారులకు అలాగే మండల అధికారులకు అర్జీలు రూపంలో గ్రామస్తులు విన్నవించుకున్నారు. ఈ క్రమంలోనే పాత ఎలిమెంటరీ స్కూల్ స్థలం ఆక్రమణకు గురి అయిందని అధికారులు నిర్ధారణ గావించి విచారణ నేపథ్యంలో మంగళవారం ఆక్రమణకు గురైన స్థలంను ఆక్రమణదారుల నుండి తొలగించారు. స్థానిక తహశీల్దారు బి.మురళి ఆధ్వర్యంలో తొలగించారు. తహశీల్దార్ మాట్లాడుతూ.. ఇక ముందు ఎవరైనా ఎలిమెంటరీ స్కూల్ స్థలాన్ని ఆక్రమించుకుంటే వారిపై కఠిన చర్యలు తీసుకుంటామని తెలిపారు. ఈ కార్యక్రమంలో ఎంపీడీవో విజయ లలిత, ఎంఈఓ డిసి మస్తానయ్య అలాగే ఆర్ఐ వెంకటేశ్వర్లు, వీఆర్వో, గ్రామ పంచాయతీ కార్యదర్శి, గ్రామ సర్వేయర్ పాల్గొన్నారు.

# పన్నుల పేరుతో ఆర్థిక భారాలు మోపడం తగదు : సీపీఎం జిల్లా కార్యదర్శి

**నెల్లూరు కల్చరల్, మేజర్‌న్యూస్ :** మంగళవారం నగర పాలక సంస్థ కార్యాలయం ఎదుట నగర, రూరల్ సీపీఎం శాఖల సంయుక్త ఆధ్వర్యంలో పన్నుల పేరుతో ఆర్థిక భారాలు మోపడం తగదు అని ప్రజా సమస్యల పరిష్కారానికి చర్యలు తీసుకోవాలి అని డిమాండ్ చేస్తూ మహాధర్నా కార్యక్రమం చేపట్టారు. నగర పాలక సంస్థ లో సభ్యులు ప్రజా సమస్యలపై చర్చలు నిర్వహించిన దాఖాలు లేవని, కార్పోరేషన్ అధికారులు తమ ఖజానా నింపుకొనేందుకు ఇంటి పన్ను, కుళాయి పన్నులను తమ ఇష్టానుసారంగా పెంచి ప్రజలపై ఆర్థిక భారాలు మోవడం తగదని సీపీఎం జిల్లా కార్యదర్శి మూలం రమేష్ అన్నారు. ముందుగా బారాషాహీద్ దర్గా ఆవర ణం నుంచి కార్పోరేషన్ కార్యాలయం వరకు ప్రజలు, ప్రజా సంఘాలు సంయుక్తంగా భారీ ప్రదర్శన నిర్వహిం చారు. అనంతరం కార్పోరేషన్ కార్యాలయం ప్రధాన గేట ఎదుట మహాధర్నా చేపట్టారు. ఈ సమయంలో నగర పాలక సంస్థ కార్యాలయంలోకి వేళ్లేందుకు వచ్చిన అడిషినల్ కమిషనర్ ఓవై నందన్ వాహనాన్ని ప్రజలు, సీపీఎం శ్రేణులు అడ్డుకున్నాయి. అనంతరం సిపిఎం నాయకులు ఇటీవల కాలంలో నిర్వహించిన ప్రజా చైతన్య యాత్ర కార్యక్రమంలో ప్రజల నుంచి స్వీకరిం చిన వినతిపత్రాలన్నింటిలోని సమస్యలన్నింటిని ఒక వినతిపత్రంలో పొందుపరిచి పరిష్కరించాలని కోరుతూ అడిషినల్ కమిషనర్‌కు అందజేశారు. అనంతరం మేయర్ స్రవంతి జయవర్ధన్‌ను ఆమె ఛాంబర్లో కలిసి మరో వినతిపత్రం అందజేశారు. అనంతరం మీడియా తో సీపీఎం జిల్లా కార్యదర్శి మూలం రమేస్ మాట్లాడు తూ.. సీపీఎం రాష్ట్ర కమిటీ పిలుపు మేరకు నగర, రూరల్ నియోజకవర్గాల పరిధిలోని 54 డివిజన్లలో ఆయా ప్రాంతాల సిపిఎం శాఖల ఆధ్వర్యంలో 'ప్రజా చైతన్య యాత్ర'లు నిర్వహించామని, ఈ కార్యక్రమంలో భాగంగా సిపిఎం సభ్యులు ఇంటింటికి తిరిగి వారి సమస్యలను అడిగి తెలుసుకున్నారన్నారు. నగరపాలక సంస్థ పరిధిలో ఇంటింటికి తిరిగి ప్రజా సమస్యలను అడిగి తెలుసుకున్నారన్నారు. నగరపాలక సంస్థ పరిధిలో ఇంటిపన్నులు తమ ఇష్టానుసారంగా విధించి ప్రజలపై ఆర్థిక భారాలు మోవుతుందని తాము గుర్తించామన్నారు. కుళాయి వన్నులు వరిశీలిస్తే దారుణంగా ఉందని, నిజానికి కార్పోరేషన్ కుళాయిల ద్వారా సరఫరా చేస్తున్ననీరు కలుషితమై, దుర్గంధ బరితంగా ఉన్నాయని ప్రజలు ఆవేదన వ్యక్తం చేశారన్నారు. కోట్లాది రూపాయలు ప్రపంచ బ్యాంకు నుంచి రుణాలు తీసుకోని, ప్రజాధనాన్ని ఖర్చు చేసి అండర్ గ్రౌండ్ డ్రైనేజీ, మినరల్ వాటర్ సరఫరా చేసేందుకు పైపులైన్ల పనులు పూర్తికాకపోగా వడ్డీలు చెల్లిస్తుందన్నారు. పరిశుభ్రమైన నీరు సరఫరా చేసేందుకు అవసరమైన పైవు లైన్ల నిర్మాణ పనులు పూర్తికాలేదన్నారు. ప్రజలు అడగకముందే ఇంటింటికి కార్పోరేషన్ నీటిని సరఫరా చేసేందుకు పైపులైన్లు బిగించి వారి నుంచి పన్నుల రూపంలో వేలాది రూపాయలు వసుళ్లు చేయడం ఎంత వరకు న్యాయమన్నారు. అండర్ గ్రౌండ్ డ్రైనేజీ పనులు పూర్తి చేయకుండా, మంచినీటి సరఫరా చేయకుండా ప్రజల నుంచి పన్నుల పేరుతో, వడ్డీల మీద వడ్డీలు వేయడం తగదన్నారు. నగరంలోని ప్రధాన డ్రైనేజీ కాలువలు అన్ని ప్లాస్టిక్ వస్తువులతో నిండిపోయి మురుగునీరు ప్రవాహానికి అడ్డంగా నిలిచిపోయి దోమల నివాసానికి ఆవాసా లుగా నిలిచిపోతున్నాయన్నారు. నగరం మొత్తం దోమల కేంద్రంగా తయారైందన్నారు. ఎన్నికల సమయంలో ప్రస్తుత మంత్రి నారాయణ తమ ప్రభుత్వం అ ధికారంలోకి వస్తే దోమల రహిత నగరంగా తీర్చిదిద్దుతామని హామీ ఇచ్చి విస్మరించడం సరికాదన్నారు. పెన్నా నదీ సమీపంలో ఉన్నప్పటికీ నగర ప్రజలకు అ వసరమైన మేరకు తాగునీటిని సరఫరా చేయలేని దుస్థితిలో కార్పోరేషన్ ఉందన్నారు. నగర పాలక సంస్థ కౌన్సిల్ సమావేశాలు నిర్వహిస్తే ప్రజా సమస్యలపై చర్చలు నిర్వహించిన దాఖలాలు లేవన్నారు. సీపీఎం జిల్లా కార్యదర్శి వర్గ సభ్యులు మాదాల వెంకటేశ్వర్లు మట్లాడుతూ.. ప్రజా చైతన్య యాత్రలో వలు సమస్యలు గుర్తించారన్నారు. ప్రధానంగా నగరం, రూరల్ ప్రాంతాల్లో దోమలు స్వైరవిహారం చేస్తున్నాయని. తక్షణమే దోమల నివారణకు చర్యలు తీసుకోవాలని ప్రజలు డిమాండ్ చేస్తున్నారన్నారు. రక్షత నీటి సరఫరా చేసి ప్రజారోగ్యాన్ని పరిరక్షించాలని. టిడ్కో ఇళ్ళు అర్హులైన లబ్దిదారులకు పంపిణీ చేయాలని, మౌళిక సదుపాయాలు కల్పించాలన్నారు. జగనన్న ఇళ్ల నిర్మాణాలు పూర్తి చేయాలన్నారు. ఈ సమస్యలన్నింటినీ పరిష్కరించని పక్షంలో రాష్ట్ర వ్యాప్తంగా ఆందోళన తీవ్రతరం చేస్తామన్నారు. ఈ కార్యక్రమంలో సీపీఎం నగర కార్యదర్శి కత్తి శ్రీనివాసులు, రూరల్ కార్యదర్శి కొండా ప్రసాద్ సంయుక్త ఆధ్వర్యంలో నిర్వహించారు. ఈ మహాధర్నాలో సీపీఎం నగర, రూరల్ కమిటీ సభ్యులు జి.నాగేశ్వరరావు, పి.సూర్యనారాయణ, మూలం ప్రసాద్, కాయంబు శ్రీనివాసులు, నరసింహా, కత్తి పద్మా షేక్ జాఫర్ తదితరులు పాల్గొన్నారు.




# కుష్ఠు వ్యాధిని ప్రారంభ దిశలో గుర్తించాలి : డీఎం అండ్ హెచ్ఓ

**నెల్లూరు, మేజర్‌న్యూస్ :** కుష్టు వ్యాధిని ప్రారంభ దశలోనే గుర్తించాలని జిల్లా వైద్య ఆరోగ్యశాఖ అధికారిని డాక్టర్ వి.సుజాత సూచించారు. మంగళవారం జిల్లా వైద్య ఆరోగ్యశాఖ అధికారి కార్యాలయం తన చాంబర్ల నిర్వహించిన సమీక్ష సమావేశంలో మాట్లాడుతూ.. నెలలో కుష్ఠు వ్యాధిపై జరిగిన కార్యక్రమం గురించి సెక్టార్ వారిగా వివరాలను అడిగి తెలుసుకున్నారు. అందులో భాగముగా ఈ నెలలో జరిగిన పురోగతిని గురించి అధికారులను అడిగారు. ఈ నెలలో కొత్తగా గుర్తించిన కుష్టి వ్యాధిగ్రస్తులను వారికి అందుతున్న ట్రీట్మెంట్ గురించి అడిగి తెలుసుకున్నారు. అంతేగాక కుష్టు వ్యాధిని ప్రారంభ దశలో గుర్తించి వారికి తగు విధమైన చికిత్స అందించి అంగవైకల్యం రాకుండా జాగ్రత్తలు తీసుకోవాలని సూచించారు. అంగవైకల్యం ఉన్నవారికి ఎస్ఎస్ఓడి ద్వారా అంగవైకల్యాన్ని నిర్మూలించాలని అవసరమైన వారికి శాస్త్ర చికిత్సలు చేయాలని తెలిపారు. అంతేగాక కొత్తగా కనుగొన్న కేసులకు వారితో నివాసముంటున్న వారికి వ్యాధి ప్రబలకుండా పెప్ మింగించాలని సూచించారు. ఈ కార్యక్రమంలో జిల్లా కుష్టు ఎయిడ్స్, టీబి అధికారి డాక్టర్ ఎస్.ఖాదర్ వలీ మాట్లాడుతూ ప్రతినెల 11వ తేదీన అంగవైకల్యం గల వ్యాధిగ్రస్తులకు పీఓడి క్యాంపు ప్రతి ప్రాథమిక ఆరోగ్య కేంద్రం పరిధిలో నిర్వహించాలని సూచించారు. అవసరమైన వారికి ఎంసిఆర్ చెప్పులు అందించాలని పేర్కొన్నారు. ఈ కార్యక్రమంలో డిస్టిక్ న్యూక్లియర్ మెడికల్ ఆఫీసర్ డాక్టర్ సురేంద్రబాబు టిహెచ్ వార్డ్ మెడికల్ ఆఫీసర్ డాక్టర్ సునీత ఫిజియోథెరపిస్ట్ నరసింహులు, డీపీఎంఓలు డిఎఫ్ఐటిఏఓ సతీష్ మల్లమ్మ పాల్గొన్నారు.



## కోడి పందెం స్థావరాలపై మెరుపు దాడులు

**సైదాపురం, మేజర్‌న్యూస్ :** సైదాపురం మండలోని కట్టుబడి పల్లిలో కోడి పందేలను నిర్వహిస్తున్నారన్న సమాచారం తెలుసుకున్న ఎస్ఐ క్రాంతికుమార్ తన సిబ్బందితో కలిసి మెరుపు దాడి చేశారు. నలుగురు కోడి పందెం రాయుళ్లతో పాటు, ఒక కోడి పుంజు, మూడు బైకులు, రూ.10,450 రూపాయల నగదును స్వాధీనపరచుకున్నట్లు సైదాపురం ఎస్ఐ క్రాంతికుమార్ తెలిపారు. ఈ దాడుల్లో సిబ్బంది రైటర్ నరేష్, కమలాకర్, అరుణ్ తదితరులు పాల్గొన్నారు.

## ఘనంగా పోలేరమ్మకు పొంగళ్ళు



**బుచ్చిరెడ్డిపాలెం, మేజర్‌న్యూస్ :** ఆర్ఆర్ నగర్ యూత్ ఆధ్వర్యంలో పోలే రమ్మకు ఘనంగా పొంగళ్ళు కార్యక్రమాన్ని నిర్వహించారు. బుచ్చిరెడ్డి పాలెం మండలం దామర మడుగు పంచాయతీలోని ఆర్ ఆర్ నగర్ యూత్ ఆధ్వర్యంలో గత రెండు రోజులుగా జాతరను నిర్వహించి 3వ రోజు మంగళవారం గ్రామంలోని మహిళలందరూ పోలేరమ్మవారికి భక్తిశ్రద్ధలతో పొంగళ్లను సమర్పించారు. తమ గ్రామ దేవత పోలేరమ్మను ప్రత్యేక పూలతో అలంకరించి పూజలు నిర్వహించారు. సంవత్సరానికి ఒక్కసారి జరుపుకునే ఈ జాతరలో ఆహ్లాదకరమైన వాతావరణంలో జర గగా పిల్లలు, పెద్దలు, భక్తులు అమ్మవారి ఊరేగింపు కార్యక్రమంలో అధిక సంఖ్యలో పాల్గొన్నారు. అనంతరం అమ్మవారి ప్రసాద వితరణలో భాగంగా పెద్ద ఎత్తున అన్నదాన కార్యక్రమం ఏర్పాటు చేశారు. కార్య క్రమంలో గ్రామ సర్పంచ్, ఉప సర్పంచులు తదితరులు పాల్గొన్నారు.

## వైభవంగా శ్రీ పోలేరమ్మతల్లి జాతర

**ఇందుకూరుపేట, మేజర్‌న్యూస్ :** ఇందుకూరుపేట మండలం కొత్తూరులోని మేనాటిపాలెం లోవైభవంగా జరిగిన పోలేరమ్మ జాతరలో బీజేపీ మండల అధ్యక్షులు కైలాసం శ్రీనివాసులు రెడ్డి పాల్గొన్నారు. ఈ కార్యక్రమంలో బీజేపీ నాయకులు అతిపాటి శరత్, వాకాటి ప్రసాద్, మోహన్, సాయి, ఏడుకొండలు, అశోక్ తదితరులు పాల్గొన్నారు.

